Reg. No. 1118. 311543 దినపత్రిక రెండు అణాలు

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 19-8-43 No. 118

## ఖార్కావుకు నైరుతిదిక్కున జర్మనుల సంపూర్ణాపజయం

మాస్కో, ఆగస్టు 16:—

ఖార్కావు - పోల్టావా రైలుమార్గమును రష్యనుల బారినుండి సంరక్షించుకొను నిమిత్తం నిన్న జర్మనులు క్రొత్తగా లక్షసేనను తెచ్చిరి. కాని వారికి ఇచ్చట సంపూర్ణమగు అపజయము తటస్థమైనది.

కడచిన 24 గంటలలో హిట్లరు ఖార్కావుకు క్రొత్తగా లక్ష జర్మను కాల్బలమును, మేరే టాంకు దళములను, రష్యనుల ఉద్ధృతిని నివారించునిమిత్తమై పంపెను. ఇవి శక్తిలోపము లేకుండ పోరాడినవి. ఖార్కావు నుండి నైరృతిగానున్న పోల్టావాకుపోవు రైలు మార్గమును రష్యనుల పట్టునుండి తప్పించుటకు గాను విమానసహాయముతో చాలా శ్రమపడెను. జర్మనులు ఎక్కువసేనను తెచ్చుట ఎక్కువసేనను బలియిచ్చుటకే యగుచున్నది కడచిన నాలుగు దినములలో ఇచ్చట ఆరు డివిజనులసేన వారికి నష్టమైనది. ఖార్కావు పోల్టావా రైలుమార్గమున, ఖారావుకొన్ని మైళ్ల పడమర నిన్న జరిగిన ఘోరయుద్ధం ఈవిధముగా పరిణమించెను. జర్మనుసైన్యం బలహీనమైన చిహ్నములు స్పష్టముగా కనపించుచున్నవి. సోవియటు విమాన సమూహములు రైలుమార్గముపై బాంబు పరంపరలు కురిపించుట చేత ఆ మార్గమును ఉపయోగించుటకు ఎచ్చటను శత్రువు కు వీలుచిక్కుటలేదు. అపజయముపాలైన హతశేషులను శత్రువైనికులు, ఎచ్చటనుండి బయలుదేరిరో అచ్చటికి పోయి చేరుకొనిరి. నదిదాటివచ్చిన సోవియటు సేనకు జిమావు పట్టణము స్వాధీనమయ్యెను.

ఖార్కావుకు పడమరగను నైరృతిదిశన స్థితిగలుగుటల్లుండగా, వాయవ్యమునను చాలా స్థలములను శత్రువు ఖాళీచేయవలసి వచ్చెను. నగర సమీపమునను శత్రువుకు ఉత్సాహకారణములేవియు కనుపించుటలేదు.

### ఇజియంవద్ద యుద్ధము

ఖార్కావు ప్రదేశమునకు ఆగ్నేయమున గల ఇజియం ప్రదేశమున సోవియటుసేన టాంకు సమూహముల తోడ్పాటుతో ప్రారంభించిన దాడియొక్క తీవ్రత ఏమాత్రమును తగ్గలేదని నేటి జర్మనుప్రకటన స్పష్టపరచుచున్నది.

### స్మలెన్సేన బ్రియాన్స్కు 12 మైళ్లు

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 12 మైళ్లదూరమువరకు రష్యనుసేన పురోగమించెను. ఉత్తరరష్యాకు దక్షిణ రష్యాకు మధ్యగా నుండుటవల్ల బ్రియాన్స్కు ఆక్రమణము చాలా లాభసాటిగా నుండును. శత్రుటాంకుదళముల తిరుగుదాడులు ముట్టింపబడినవి. మరి 30 స్థానములను శత్రువు ఖాళీ చేయుట తటస్థించెను. బ్రియాన్స్కు నగరరక్షణకై ఇంతవరకు కనీసం 30 వేల మంది జర్మనులైన కడచిన 15 దినములలో తమ ప్రాణము లర్పించియుందురు.

### ఏకాండమగు యుద్ధరంగం

బ్రియాన్స్కుకు ఉత్తరమున స్మాలెన్స్కు రంగములోని స్పాస్ డెమెన్స్కు నుండి, బ్రియాన్స్కుకు ఇంకను దక్షిణమునన్నున్న సెవెస్కు వరకుగల 150 మైళ్ల ప్రదేశము ఏకాండమగు యుద్ధరంగముగా మారినది. బ్రియాన్స్కు నుండి బయలుదేరు రైలుమార్గముల నన్నిటిని తాము వశపరచుకొని శత్రువుకు లేకుండజేయుట రష్యనుల ఉద్దేశ్యము. ఉత్తరపుకొనను స్పాస్ డెమెన్స్కు జిల్లాల నుండి బ్రియాన్స్కునకు ఉత్తరమున 40 మైళ్ల దూరమునగల ముఖ్య రైల్వే శంప్రమగు లూయ్యడినో తో సంబంధము పుట్టుకొన జూచుచున్నారు. దక్షిణమున బ్రియాన్స్కు-ఖార్కావు రైలుమార్గముపై కంటు చోట్లవారు దెబ్బదీసిరి. ఖార్కావు కొంటూపు రైలుమార్గముల కలయికవద్దనున్న వసల్యాబాకి నిప్పటికి 6 మైళ్ల దూరము మాత్రమే. వేగాన రష్యనుసేన జిమిత్రూఖ్కు అల్లావస్కీ నుండి ఈ మార్గమును సమీపించు చున్నది.

### సీవరుసది రష్యను లక్ష్యము

జపోరోజియ దక్షిణమున ఖార్కావులో స్థిరపడి నీపరుసదిని చేరుకొనుట, ఉత్తరమున క్రిమియాన్సు నుండి శత్రువును వెళ్ళగొట్టి అచ్చటినుండి నీపరుసదిని చేరుకొనుట ఇవే రష్యనుల యుద్ధతంత్రము యొక్క ప్రధానలక్ష్యమని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వక్కాణించుచున్నాడు. ఈ సంకల్పము నెరవేయవని వారికి స్థైర్యమున్నది. ఈ ప్రయత్నము ప్రారంభమైనదే గాని ఇంకను నిర్ణయకమగు ఘట్టమునకు రాలేదు. అందుకు ఇంకను కొంతకాలము పట్టవచ్చును.

## బ్రిటిషుకోస్తానుంచి దండయాత్ర సన్నాహము

### సిద్ధంగా వుండండి!

జర్మన్ ఆక్రమిత దేశాలకు మిత్రమండలి హెచ్చరిక

లండను, ఆగస్టు 18:—

జర్మను ఆక్రమిత దేశాలవారు త్వరలో జర్మనులవై తిరుగబడుటకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసికొని సిద్ధముగా నుండవలెనని మిత్రవశమందున్న ఆల్జియర్సు రేడియో నేటిరాత్రి ప్రబోధించెను.

### జపాను స్థావరాలపై ఉగ్రమైన విమానదాడి

**120 శత్రువిమానాలు నష్టం**

లండన్, ఆగస్టు 18:—

న్యూగినీలో వేజాక్ ఏరియాయందు జపానువైమానిక స్థావరాలపై అనేక మిత్రవిమానాలు కడు ఉగ్రముగా దాడిగావించెనని పెసిఫికు ప్రకటన దెలుపుచున్నది.

శత్రువు ఏమరుపాటున నుండగా దాడి జరిగెను. సుమారు 220 జపాను విమానాలు దెబ్బ తినెను. వాటిలో విశేషభాగం నష్టమయ్యెను. 10 మేలకు పైగాచిచ్చు బాంబులు క్రిందబడినట్లు [illegible] విమానాలు నష్టపడెనని మన విమానాలు పేర్కొనెను.

120 శత్రువిమానాలు ధ్వంసమైనట్లును, కనీసం మరి 50 విమానాలు విశేషముగా పాడైనట్లును ఫోటోల నూలమున తెలిసెను.

ఈ వేజాల్లోని జపాను విమానాశ్రయములపైన విమానాలు అతిదారుణముగా దెబ్బతీసి నందున శత్రువుకు అపారనష్ట మేర్పడెను. ఇది శత్రువుకు కొప్ప ఓటమి అనవలెను.

## ఇటలీదండయాత్రకు సర్వము సిద్ధమని ఐసెన్‌హోవర్ వార్త

క్విబెక్, ఆగస్టు 18:—

వాషింగటను పోస్టు అను అమెరికను పత్రిక క్విబెక్ సమావేశమువల్ల కలుగు ఫలితములనుగురించి యిట్లువ్రాసినది:—"మిత్రసేనలు త్వరలో యూరోపులో అడుగిడి ప్రతాపము చూపగలవు. పడమటి యూరోపులో శత్రువిమానాశ్రయములను మిత్రవిమానములు కొన్నిరోజులనుండి బాంబులతో ముంచి యెత్తుచున్నవి. అచ్చట దండయాత్రకు ఈ విమానదాడు లుపక్రమణికగావచ్చును.

బ్రిటను కోస్తాలో కొన్నిప్రదేశములనుండి రెసిడెంటులు కొనివారినందరిని పంపివేసిరి. బ్రిటనుపై జర్మనీ దండెత్తవను భయముచేత ఇట్లు చేయుచున్నారని ఊహించుట పొరపాటు. యెందుకనగా జర్మనీకి ఇప్పుడంత శక్తిలేదు. కాబట్టి బ్రిటనుకోస్తా ప్రదేశములలో యూరోపు తైకిదండు బడులుట కు సలయుసన్నాహములు జరిపి వాటిని గొప్ప సైనికకేంద్రములుగా తయారు చేయుటకే ఇట్టిచర్య జరిపియుందురు.

### కొలదిగంటలలో ఇటలీపైదండయాత్ర

ఇటలీపై దండెత్తుటకు సన్నాహములు పూర్తిచేసి తాను సిద్ధముగా నున్నట్లు సిసిలీ నుండి మిత్రసేనానియగు ఐసెన్‌హోవరు గారు చర్చిలు రూజ్వెల్టుగార్లకు తంతి పంపినట్లు వదంతిగానున్నది. నిన్న చర్చిలు రూజ్వెల్టుగారు [illegible] కు సంబంధించిన [illegible] బ్రిటిషు అమెరికను సైనికాధికారులను గూడ వారు రప్పించిరి. కొలదిగంటలలోనే ఇటలీలో మిత్రసేనలు ప్రవేశించవచ్చునని అనుకొనుచున్నారు.

చర్చిలు యూజ్వెల్టుగార్లు పత్రికావిలేఖరులతో మాట్లాడుటంతరని ఎర్లీగారు చెప్పిరి.

బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెనుగారు బ్రిటిషు విదేశాంగ కార్యాలయాధిపతి యగు సర్ అలెగ్జాండరు కడోగన్ గారితో సహా క్విబెక్‌కు విచ్చేసిరి. బ్రిటిషు ప్రచారశాఖామాత్యులను బ్రెండన్ బ్రాకెన్ గారు గూడ వచ్చిరి. ఈడెనుగారు వచ్చిరాగానే చర్చిలు గారితో సంభాషణలు మొదలు పెట్టిరి. రెండు గంటలకైనను అవి ముగియలేదు.

### జపానువిషయమై చర్చ

జపానుతో యుద్ధముసాగించు విధానము గూడ క్విబెక్ సమావేశములో చర్చకు రావచ్చునని చైనా ప్రచారశాఖామంత్రియగు చాంగుటావోఫాంగారు పత్రికావిలేఖరుల సమావేశంలో తెలిపిరి.

### చర్చిలు-రూజ్వెల్టు అంకితభావాలు

క్విబెక్, ఆగస్టు 18:—

క్విబెక్ సమావేశానంతరం పైవారము చర్చిలు రూజ్వెల్టుగార్లు కనడాలోని ఒటావానగరమునకు పోగలరు. అంతటితో వారి సంప్రతింపులు ముగిసినట్లెంచవచ్చును. రూజ్వెల్టు గారు తిరిగి క్విబెక్‌కు రారు. ఒటావా నుండి సరాసరి అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోదురు.

స్వతంత్ర ఫ్రెంచినాయకులగు డీగాల్ జిరోగార్లు క్విబెక్‌కు రారని తెలియుచున్నది.

### 'ఇటలీలో జర్మనీ యుద్ధం చేయును'

బర్న్, ఆగస్టు 19:—

ఇటలీలో [illegible] జర్మనులు 15 డివిజన్లు ఆక్రమించవచ్చిరి. ఇటలీ ప్రభుత్వము మిత్రమండలితో పోరుటకు ఇష్టమున్నదా లేదా అను విషయంతో జర్మనులకు సంబంధ లేదు. ఇటలీ ప్రభుత్వమున కిష్టములేకపోయినను కూడ, ఇటలీలో ప్రవేశించు మిత్రసేనలను జర్మనులెదిరించి తీరెదరని స్విజర్లాండు పత్రికయగు న్యూజూర్చెర్ జీటుంగు తెలుపుచున్నది.

### సిసిలీయుద్ధంలో శత్రుపక్షం

లండను, ఆగస్టు 18:—

సిసిలీయుద్ధంలో ఆగస్టు 10-వ తేదీదాక అక్షరాజ్యాలకు చెందిన సాయులు, దళములు ఖైదీలసంఖ్య 1,67,000 అనీ మిత్రులనష్టాలు 25,000 అనీ ఐసెన్‌హోవరనేనాని ప్రకటించెను.

"మెస్సీనా జలసంధిని దాటుచుండగా జర్మనులుపొందిన నష్టమెన్నటికి తెలియకనే యుండును. సిసిలీలోని జర్మనులసంఖ్య 70-75 వేల మధ్యయుండు, అందు 30 వేలు నష్టమైరి. ఉపసంహారణలో యెంతమంది చనిపోయిరో తెలియదు.

అక్షబలు ఉపసంహారణలో శత్రునౌకలు 306 మిత్రసేన నాశనమొనర్చెను. ఆఖరువారంలో [illegible] యున్నది. సిసిలీలోని జర్మను ఇటాలియను ఖైదీలసంఖ్య 1,86,000. హతులు క్షత పట్టికప్రకారం 32,000 ఉండును. 260 టాంకులు, 502 ఫిరంగులు నాశనమైనవి. ఆగస్టు 12 నాటికి శత్రువిమానాల నష్టం 1,018. ఇందు 598 జర్మనులవి వీటికితోడు మోటార్లు, ఆయుధద్రవ్యములను వారు కోల్పోయిరి.

### ఆక్షప్రగల్భాలు

బిరోపాలో ఎక్కడ కనిపించినా శత్రుసేనను హతమారుస్తామనీ, జర్మనుపట్టణాలపై ఒక్కబాంబు పడనివ్వమనీ శత్రుప్రగల్భాల ఇంతటితో సమ్మగయినట్లు రుజువైనదని ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయ ప్రకటన తెలుపుతోంది.

### విక్టర్ ఇమాన్యుయల్ ప్రకటన

రోం రేడియో నుంచి ఇటలీ మాజీప్రధాని 83 వర్ష ప్రాయుండును సిసిలీ వాసుడును అయిన విక్టర్ ఇమాన్యుయల్ సిసిలీ వాసులకు ఇట్లని చెప్పాడు. 1935 లో మీరు నిరంకుశత్వాన్ని ఎదుర్కొటానికి జరిపిన పోరాటం మీ దాస్యపురోగులు మరవకమీ ఇట్టి కాలంలో గూడా మీ వ్యక్తిత్వాన్ని చంపుటలేదు. సిసిలీ పునః సౌభాగ్య సంపదలతో తులతూగి రోజుకై నేనూ చూస్తూ ఉంటాను. సిసిలీ భవిష్యత్తు ఇప్పటికన్న హెచ్చుగ ఎప్పుడూ ఇటలీతో పెనవేసుకొనవేగు.

### సిసిలీప్రజలకు బడోగ్లియో సందేశం

లండను, ఆగస్టు 18:—

సిసిలీప్రజలను సంబోధించుచు నేటిరాత్రి మార్షలు బడోగ్లియో 34 నిమిషములకాలము యూ క్రింకరీతిగా రేడియోలో ప్రసంగించెను:—

శత్రువైమానికులు అత్యధిక సంఖ్యాకంగా రావడం తప్పనిసరి వల్ల సిసిలీని బి బి పెట్టి జర్మను ఇటాలియనసేనలు చేయకరువాటలనే వచ్చెను. ఇటువంటి పెద్దపరిణామం ఇది తరలో సిసిలీకి సంభవించెనుగాని, అంతిమాత్రముచేత స్వదేశమైన ఇటలీతో సిసిలీప్రజలిక తరకెప్పుడును సంబంధము వదులుకొనలేదు. ఇప్పుడైనను మీరు అధైర్యపడకండి. అనేక వేల సంవత్సరాలక్రింద ప్రపంచంలోని అనేక రాజ్యాలకు నాగరికతా పద్ధతులను నేర్పిన జాతివారు యీ సిసిలీ ప్రజలు. కనుక మీరు ఇటలీని సమ్ముగాని యున్నట్లయితే మీ దన్నటికిని ఆధారితులాలుకొరు. వారు నుంచి సిసిలీప్రజలు శరణాగతులై ఇటలీకివేగి. అట్టి కొందరిపేర మాగ్నేయులను మేము శ్రద్ధగా కనిపెట్టి చూచుచున్నాము. ఇటలీ ప్రజలు మీయందు ఆదరాభిమాన పూరితులై మాకు అభినందనము లాచరించు చున్నారు.

## నాల్గువైపుల ఐరోపా దండయాత్ర

పి. యం. అను న్యూయార్కు పత్రిక ఇలా వ్రాస్తున్నది:—

సిసిలీయుద్ధం ముగిసిన వెంటనే యూరోపుఖండమీదకు మిత్రసేనలు పెద్ద దండయాత్రను సాగింపవచ్చునని క్విబెకులో జరిగిన రూజ్‌వెల్టు-చర్చిలు సమావేశ సంప్రతింపులు సూచిస్తున్నాయి. ఆఫ్రికాఖండ ఉత్తర భాగమందంతటను మిత్రమండలి తమ యుద్ధసామగ్రులను గుట్టలు గుట్టలుగా చేర్చుచున్నది. మనము యూరోపు ఖండంమీదకు ఎంతత్వరగా దండయాత్రసాగిస్తే అంతమంచిది. కాలహరణం చేస్తే యూరోపుఖండములోని దుర్గశ్రేణులను హిట్లరు మరింత బందోబస్తుచేసికొనుటకై వ్యవధియిచ్చినట్లగును. కనుక, ఏవిధంగా అలోచించి చూచినప్పటికి, యూరోపుఖండంమీదకు దండెత్తుటకు ఇదే దివ్యమైన తరుణము.

### యూరోపుమీదకు ఎటువైపుండి దండెత్తవలెను?

యూరోపు ఖండంలోని సముద్రతీరంగల రాజ్యాలన్నిటిమీదకు ఒక్కపర్యాయంగానే బహుముఖంగా దండయాత్రను సాగింపుట మంచిదని సైనికవ్యవహార నిపుణులు తెలిసియుండేయున్నారు.

సిసిలీనుంచి ఇటలీమీదకున్న ప్రాన్సు దక్షిణభాగంమీదనున్న దండయాత్రసాగించవచ్చును. ముఖ్యప్రాధాన్యములోనున్న బ్రిటిషు సేనలు అలటినుండి బాల్కను రాజ్యాలమీదకు దండెత్తవచ్చును. ఇంగ్లాండునుండి ఇంగ్లీషు బాణలు పసుద్రదాటి ప్రాన్సుమీదకుగాని, హాలెండు బెల్జియములమీదకుగాని దండెత్తవచ్చును. ఆప్రాంతం జర్మనీకి చేరువగానున్నది. అదే సమయంలో నార్వేమీదకూడా దండయాత్ర సాగింపవచ్చును. కనుక యీయారోపుఖండ దండయాత్రనాలుగు ముఖములుగా (చతుర్ముఖంగా) సాగించబడవచ్చును. 1. ఇటలీమీదకు, 2. బాల్కను రాజ్యాలమీదకు, 3. ప్రాన్సు ఉత్తరభాగం, హాలెండు బెల్జియముల మీదకు, 4. నార్వేమీదకు ఒక్కసారిగా సాగింపబడవచ్చును.

### రష్యనులు ఏకమహూర్తమందే విజృంభిస్తారు

సిసిలీలో యుద్ధంజరుగుచున్న సమయంలోనే రష్యనులు కూడా విజృంభించి జర్మనులను చావగొట్టుచున్నారు. సిసిలీలో ఒకవైపున ఘనముగా సాగించుచున్న దండయాత్రవల్ల రష్యనులకు కొంత ధైర్యం చిక్కినది. అదిస్కాగా సిసిలీని జయించుటవల్ల రష్యాకు మనము ఆయుధసామగ్రులను ఇప్పుడు మధ్యధరా సముద్రం మీదుగా రవాణా చేయగల్గుచున్నాము. ఆఫ్రికా చుట్టుతిరిగి మన నౌకలు పోవలసిన అగత్యంలేదు. యీ దగ్గరి దోవకల్ల 5 వేల మైళ్ళ ప్రయాణం ఆమెరికను నౌకలకు తగ్గింది. రష్యాకు ఎంత త్వరగా మనము యుద్ధసామగ్రులను సమకూర్చగలమో అంతత్వరగా రష్యాకూడా శత్రుసేనలతో పోరాడగలదు. మన యూరోపుఖండదండయాత్రకు రష్యాకూడా ఎక్కువగా తోడ్పడగలదు.

రష్యారంగంలో 40 లక్షల జర్మను సైన్యం కలదు. రష్యాతో జర్మనీకి యుద్ధం లేకపోయినట్లయితే, ఆ 40 లక్షల జర్మను సేనమూలా రష్యా నార్వే ఉత్తరభాగం నుంచి స్వేచ్ఛగా మిత్రసేనలకు నిలువబడియుండేది.

కాని యుద్ధము హిట్లరుకు మిగిలిన మిగత 30 లక్షల సేనమాత్రమే యూరోపుఖండ సముద్రతీర రాజ్యములలో విస్తరించి వ్యాపించియున్నది.

### జర్మనుసేనల విభజన

నార్వేలో 1,75,000 జర్మనుసేన ఉత్తరమున ఉన్న నార్విక్‌పట్టణంనుండి వ్యాపించి యున్నది. నార్వేలోని విమానాశ్రయములలో ఎక్కువగా జర్మను సైనికదళములు లేవు. జర్మనుల యుద్ధనౌకాదళంలోని బలిష్ఠభాగం ఈ నార్వేతీరాలలోని ట్రాండ్‌హీంకేంద్రములో చేర్చబడియున్నది. ఇంకను మరికొన్ని నార్వేలేవులలోకూడా చేర్చబడియున్నది. హిట్లరును ధిక్కరించేటటువంటి నార్వేప్రజలమధ్య ఇది యొక పెద్దసేనకాదు. కాని, నార్వేమీదకు దండెత్తితే వచ్చే మిత్ర

(4 వ పేజి చూడుడు)

### బర్లిన్‌మీద మళ్లీబాంబులు

**ముఖ్యపరిశోధన కర్మాగారమునకు దెబ్బ**

లండను, ఆగస్టు 18:—

మిత్రవిమానాలు నిన్నరాత్రి బర్లిన్‌మీద పడవచ్చునని జర్మను వార్తాసంఘము దెలిపెను. జర్మను ఉత్తర కోస్తాలో కొన్ని స్థలాలకు కూడా మరి కొన్ని విమానాలు బాంబుచేసెనని అ ఏజెన్సీ దెలుపుచున్నది.

నిన్నరాత్రి మిత్రవిమానాలు జర్మనీపై జరిపిన దాడితో అక్షరాజ్యాలపై ఒకనారదోజులుగా రాత్రింబవళ్లు జరిగిన ఉగ్రమగు దాడులు పూర్తి అయినవి. ఈ వారంలో రోము, మిలాను, ట్యూరిన్, బర్లిన్, రూహ్, రైన్‌లాండ్, ఆస్ట్రియాలో వీనర్, న్యూసాంట్, ఫ్రాన్సులో లయ్యోలు మున్నగు నాటిమీద తీవ్రముగా దెబ్బతీయబడెను.

విమానమంత్రిత్వ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

నిన్నరాత్రి బ్రిటిషు బాంబరు విమానాలు ప్రశస్తమైన నిండుపున్నలలో స్పష్టమగు వాయువ్యమున 60 మైళ్ల దూరములో గల రేవుమండి అను స్థలమందలి ముఖ్యమైన కర్మాగారమునకు దారుణముగా బాంబులు చేసెను. జర్మనీలో యిది చాలా ముఖ్యమైన పరిశోధనాలయం. మార్గమున నవవిమానాలను అనేక శత్రువిమానాలు అటకాయించెను. అందు చాలావిమానాలు నాశనమొనర్చబడెను.

### మూర్సెయిల్సులో అపారనష్టం

అల్జియర్స్, ఆగస్టు 18:—

మూర్సెయిల్సు విమానాశ్రయమునాద నిన్న జరిగిన దాడివల్ల శత్రువుకు అపారనష్టం చేకూరెనని అధికారవర్గాలు తెలుపబడుచున్నది. ఒకచోట నిలిచియుండిన సుమారు 150 విమానాలమీద ప్రేలుడు బాంబులు సూటిగా పడెను. హాంగర్లు యితరభవనాలకు బాంబుదెబ్బలు తగిలెను.

సీసా 1 కి 1 రూపాయి.

## భారత సమస్యాపరిష్కారం: అమెరికా ప్రముఖుల విజ్ఞప్తి

లండను, ఆగస్టు 17:—

క్విబెకులో జరుగనున్న రూజువెల్టు - చర్చిలు సమావేశములో భారతసమస్యను చర్చింపవలెనని అమెరికాయందలి ఇండియాలీగుపక్షమున జే. జే. సింగ్‌క్లేర్ లూస్, లూయీఫిషర్, పెరల్ బక్ గారలు ప్రెసిడెంటు రూజువెల్టుకు వ్యక్తిపరముగు నొకలేఖ పంపినట్లు తెలియుచున్నది.

రూజువెల్టు-చర్చిలు గారలయెదుట భారతసమస్యను ప్రస్తావించి మాట్లాడుటకు బ్రిటిషు కొలంబియాలోని సిక్కులు క్విబెకు రాయబారము పంపుచున్నట్లు గూడ తెలియుచున్నది. ఈ సిక్కులు కెనడా పసిఫిక్ తీరమున లాభదాయకమగు వ్యాపారము చేయుచున్నారు.

### ఎమెరికి కార్మికుల విజ్ఞాపనం

సేవియర్స్ విమానతయారీ కర్మాగారమునందు పనిచేయుచున్న అనేకవందల కార్మికుల ప్రతినిధులు ఈక్రింది తీర్మానమును ఎమెరీగారికి పంపిరి:—

"ఈయుద్ధము భూమండల మంతటను జరుగుచున్నదను విషయమును అంగీకరించి, ప్రస్తుత భారత కార్యనిర్వాహకవర్గస్థానే భారత జాతీయప్రభుత్వస్థాపనకై వెంటనే భారతప్రజలతో రాయబారములు ప్రారంభింపవలె నని ఈ సంఘమువారు కోరుచున్నారు."

ఇందునిమిత్తమై సాధ్యమైనను మున్నగు కేబినటుపార్టీ పార్లమెంటుసభ్యులను కలిసికొని మాటలాడినగా ఈ ఆఖరునిమిషములోనైనను లిక్ విలుగో ప్రభుత్వ వివేకముగాను, సమయోచితముగాను ప్రవర్తించి, గాంధి, నెహ్రూ మున్నగు నాయకులను విడుదలచేయవలెననియు, ప్రజాప్రతినిధిసంస్థ కానట్టి ప్రస్తుత కార్యనిర్వాహకవర్గమును రద్దుచేసి, దాని స్థానే రాజకీయపార్టీల ప్రతినిధులతోకూడిన జాతీయప్రభుత్వ మేర్పరుపవలె ననియు చెప్పిరి.

### అట్లాంటిక్ ఛార్టరు విస్తరణ

**నూరుగురు పార్లమెంటుసభ్యుల ప్రతిపాదన**

లండన్, ఆగస్టు 18:—

అట్లాంటిక్ ఛార్టరు అక్షరములను విస్తరింప జేయవలెననియు, బ్రిటిషుప్రజలకు యే ఆశయములకై పోరాడుచున్నారో ఆ యాశయములను స్పష్టముగా వివరింపవలెననియు కోరుచు దాదాపు నూర్గురు పార్లమెంటు సభ్యులార్థ ప్రతిపాదనము గావించి పోటీసిచ్చియున్నారు. తీర్మానమిట్లున్నది:-

"మిత్రమండలివారు ఏ ఆశయములకై పోరాడుచున్నారో ఆ యాశయములు మిత్రపక్షస్థ, శత్రుదేశములకు, దేశముల సర్వప్రజలకును యిప్పటికంటె బాగుగా తెలియునటుగాను అట్లాంటిక్ ఛార్టరును సవరించుచున్నట్లును, స్పష్టము చేయుచున్నట్లును ప్రకటించుచున్నట్లును ప్రభుత్వము వారు మిత్రదేశములతో కలిసి ఒక ప్రకటన చేయుటతో సభవారికి సంతసము కలుగును.

ఈ తీర్మానమును సమర్థించుచున్నట్లు సంతకములు చేసిన 94 సభ్యుల పట్టికలో మొదటి సంతకము లిస్ డేవిస్ గారిది. లేబర్ పార్టీ ప్రముఖులు మార్గన్, జిమ్ గ్రిఫిత్స్, ఆమాన్, గ్రహం హెల్ గారల పట్టికలో తమ పేర్లు చేర్చిరి.

### ఇదిప్రజాపాలనమా?

**ఎమెరీ వైఖరిపై మాంచెస్టరు గార్డియను వ్యాఖ్య**

మాంచెస్టరు, ఆగస్టు 18:—

ఇండియామంత్రి ఎమెరీవైఖరిని విమర్శించుచు నేడు మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

గాంధిగారి అభిప్రాయములను ఇండియా మంత్రియగు తనద్వారా బ్రిటిషుపార్లమెంటుకుగాని, ప్రజలకుగాని తెలపగూడదని ఇండియా ప్రభుత్వము నిర్ణయించినట్లు ఎమెరీగారు చెప్పియున్నారు. గాంధీగారి అభిప్రాయములను బ్రిటిషుప్రజల చెరింగింపవలెనను ఉద్దేశ్యముగూడ ఇండియా ప్రభుత్వమువారికి లేదని ఆయన భావించెను. రాజ్యాంగ విషయములలో తమకుగల బాధ్యతను పార్లమెంటువారు సడలిపెట్టి వేయుమన్నారా అనుని లిబరలు పక్షనాయకు డగు పర్ నేలు మాట్లాడుచు ప్రశ్నించినందుకు మాటాలు పడక తప్పలేదు. ఇండియా మంత్రి, ఇండియా ప్రభుత్వమునకు ఉత్తరువులు పంపి, తాను తీర్పు ఉత్తరువులు పార్లమెంటుకు జవాబుదారీ కలిగియున్నారా అన్న ప్రశ్న సమయమున ఇండియామంత్రి యేమి చెప్పవలెనో, బ్రిటిషు ప్రజల కేమి తెలుపవలెనో ఇండియా ప్రభుత్వమువారు నిర్ణయించుచున్నారని ఎమెరీగారు స్వయముగా చెప్పిన మాటలవల్ల స్పష్టమగుచున్నది. ఇది బ్రిటిషు పార్లమెంటు, బ్రిటిషు ప్రజలు హర్షించునని కొనవచ్చును. కాని దీనిని ప్రజాపాలన మని యెందు కనెదరు?

లండను, ఆగస్టు 18:—

నార్వేదేశీయులను సైనికాధికారులతోపాటు పౌరాధికారులను కూడ జర్మను లలక్షచేయ బూనుకొనిరి. జర్మనులకు ప్రతిఘటనమను విధ్వంసకార్యము చేసినందుకుగాను ఒక నార్వేదేశీయుని ఉరితీసిరి. అట్టిది ఉత్తరువు అమలు పరచిన తర్వాత మిట్ట మొదట బలిపశువుగ ఇతనే.

తావలెను

బెజవాడ మునిసిపాలిటీ

బెజవాడ మునిసిపాలిటీకి సైన్ లైను ఫిట్టర్లు కావలెను. 5-1-1988 వ తేదీగల జి. ఓ. నెం. 19 లో నిరూపించిన యోగ్యతలుగలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను. దరఖాస్తులు 30-8-48 లోపల చేరవలెను.

కమీషనరు.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఇపుడు మద్రాసు సెంట్రలునుంచి, కుద్దారోడ్డుకు నడచుచున్న నెం. 9 ప్యాసింజరు యింకమీద వాల్తేరుతో ఆగిపోవును.

కుద్దారోడ్డునుంచి మద్రాసు సెంట్రలుకు నడుచుచున్న నెం. 32 ప్యాసింజరు యికముందు వాల్తేరు నుంచి మద్రాసునకు నడచును.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలన అమ్మి సెలకు రు.800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై ఆసలుబంగారంకలే నుండి. తీగగాను, రేకుగాను చేయుననును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు గ్రొత్త ఉంగరాలు కొంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

మెన్సెస్ గర్భసంబంధమైనవి, యితరకారణంవల్ల నిలిచిపోయినా, 6 గంటలలోగరిచేస్తాము. లేదీయదు 2/8.ఓ.ఓ.11 అ.ఇంక్లిమలో ప్రాయండు. వివరములకు వి.ఓ.పి. అంగీకరించబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
ఫోనులు:—ఆఫీసు అండ్ కే, ఇంక్లినిక్ మరియు. మారి అండ్ నస్సు, 93 సైనులాగ్రత్తు మద్రాసు.

ప్రేమ లేఖలు

పిటలో వస్త్రపులకరింపజేసే ప్రేమ్ లేఖలు కావలసినవారు వ్రాయండి. [illegible] ఒక నెలలో అనుభవమైపోయినవి. కొద్ది ప్రతులు మాత్రమే మిగిలియున్నవి. త్వరపడుడు.
ఎం. ఓ. ద్వారా పంపుట 12/-. వి. పి. ద్వారా రు. 1-4-[illegible]
ఉచితము:—పరి ఆర్డరుతోపాటు అందమైన పోజులలో తియబడిన నుదితకుతులు [illegible] ఉచితంగా పంపబడును.
KARTAR SINGH ATISH
Lal Chowk, (3) Lahore.

సహజసిద్ధమైన సుఖవిరేచనకారి

కేవలము కొయగూరలచే తయారుచేయబడుటవలన సుఖవిరేచనమును కలిగించు సామాన్య పౌష్టికములకంటె ఉత్తమమైనది. లిక్సిన్ మలబద్ధకమును పోగొట్టుటయేగాక అంగువలన కలిగే జబ్బులను నివారించును. మనస్సు క్రుంగుట, అలసట నెందుట, నిద్ర లేకపోవుట, పిత్తము, తలనొప్పి, అజీర్తి, ఆకలి మందగించుట మున్నగునవి మలబద్ధకమువలన కలుగుచున్నవి.
లిక్సిన్ రెండువిధములుగా తయారుచేయబడినది. లిక్సిన్ యెలెక్టర్—ద్రవరూపము—పిల్లలకు లిక్సిన్ లాజెన్జెస్.
మీకు కావలసినదానిని తీసికొనుడు.

LIXEN
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.

L.L.137.

తగలకు రామబాణం

ఘనసారచందిని

ఎముకు, తెలుపు, పసిమి మొదలగు అంటకగోనములకు, స్త్రీల కుచమువ్యాధులకు, మూత్రవ్యాధులకు పత్యక్షయోగము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9
వి. శ్రీ. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిగేటి, వెల్లూరులో.


# గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ పంచమి
1943 సం॥ ఆగస్టు 20 శుక్రవారం
సు॥ సం సా 4-35 రేపు ఉ 11-15
జ్ఞంలేదు.
బ॥ షష్ఠి ఆగస్టు 21 శనివారం
శ॥ మ మ 3-31 ఆర్వి ఉ 10-50 బ్రహ్మ
ఉ 6-54 ల 8-28 కు.

# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ చవితి
గురువారము

## ఇతరుల గతి ఏమి!

చెన్ననగరమునందును, ఇతర పట్టణములయందును, ఆహారధాన్యముల సందర్భమున రేషనింగు పద్ధతిని ప్రవేశపెట్టుటకు మద్రాసు ప్రభుత్వమువారు సన్నాహములు త్వరితముగ పూర్తిజేయుచున్నారు. కడప మొదలగు కొన్ని పట్టణములయందు, అసుడే ఈపద్ధతి ప్రారంభింపబడినది. చెన్ననగరమున రేషనింగు కొలదిదినములలోనే ప్రారంభమగునని అధికారులిపుడు ప్రకటించిరి. ఇతర పట్టణములందు గూడ రేషనింగు అమలులోనికి వచ్చుట కెక్కువరోజులు పట్టునటుల కనుపించదు. ఆహారధాన్యములకు ప్రస్తుత మెక్కువ చిక్కుపడుచున్న పట్టణములలో ముందు, మిగిలిన పట్టణములలో తరువాత అనుతరమగు భేదములు దప్ప ప్రభుత్వము వారి విషయమున నెట్టి మినహాయింపులూ [illegible] కనుపింపదు.

ఆహారధాన్యముల చిక్కును తొలగించుటకే రేషనింగు పద్ధతి యెత్తి నిష్ప్రయోజనమైనదో మేమిదివర కనేక సమయములందు నిరూపించియుంటిమి. ఇపుడధికారులు గూడ అంగీకరించునట్లు. నిజముగ దేశమున తగినంత సరకు లేకపోవుటచే తనే ఈ చిక్కు - యేర్పడియున్న యెడల, పంటను హెచ్చించుటకు అధికారులు ప్రయత్నింప వలసినది. "రేషనింగు" పద్ధతి ఉన్న సరకును నల్గురకును వారి ఆవశ్యకతల ననుసరించి పంచిపెట్టుటకు మాత్రమే ఉపకరించును. తగినంత సరకు తమ వద్దలేనిచో రేషనింగు పద్ధతియందు, ప్రజలకు నిర్ణయించిన ఆహారపు పరిమాణమును తగ్గించి పూరకొనెదరు. విజయనగరమునందును; బెంగుళూరి యందును అధికారులట్టి పద్ధతినిదివరకే అనుసరించినటుల వార్తలు వెలువడుచున్నవి. కనుక సరకు తగినంత లేనియెడల, ప్రజలు అర్ధాకలితోడనే జీవితములు గడుపవలసిన దుస్థితి తప్పదు. తినుటకు సరిగ తిండిలేక పోవుట చే ప్రజారోగ్యమును శిథిలమై ఎట్టి వ్యాధులకారకమగు దురోపేదుగ చొచ్చునక్కరలేదు. కనుక పంటల నభివృద్ధిపరచుటకు పూరు "ఆహారపదార్థముల లోటుచే నేర్పడిన సమస్యను రేషనింగు పద్ధతివలన తప్పించుకొనవలెనని జూచుట" ఇండియన్ ఫైనాన్సు పత్రిక వ్రాసినటుల "క్రూరమే గాని పరిహాసకము గూడను."

అది యట్లుండ చెన్ననగరమున "రేషనింగు" అధికారి ఇపుడు ప్రకటించిన నియమములవలన కొన్ని సమస్యలనేకం ముగ్ధులించుచున్నవి. నగర సరిహద్దులయందు నివసించుచున్నవారికిమాత్రమే ఈ రేషనింగు కార్డులొసగబడును. వారివలన నగరవాసులకు ఏదో కొంత ఆహారపదార్థము లభించుట నిజమే. కాని గృహములుగాని స్థిరనివాసములుగాని లేక చెట్లక్రిందనుబయళ్లయందును నివసించుచున్న నిరుపేదలగు పాటకజనుల గతి యేమి! వికలాంగులగు భిక్షుకుల గతి యేమి! రేషనింగు వచ్చినవిమ్మట వీరికిపుడు దొరకుచున్న 'నాల్గుగింజలు' గూడ లభింపవు. వారి సంరక్షణకు అధికారులేమైన యేర్పాటులు గానించిరా? దీనికంటెను గూడ ప్రధానమగు విషయ మింకొకటి గలదు. చెన్ననగరమునందలి వివిధ కార్యాలయములలోనూ, పారిశ్రామికసంస్థలలోనూ పనిచేయుచున్నవారిలో అనేకవేలమంది నగరసరిహద్దులకు వెలుపల నున్న పరిసర గ్రామములలో నివసించుచున్నారు. వారందరింతవరకును, తమకు కావలసిన ఆహారధాన్యములకు గాని, ఇతర పదార్థములకుగాని పూర్తిగ చెన్ననగరముపైననే ఆధారపడుచుండిరి. అట్టి పట్టణేతర వాస్తవ్యుల మాట ఏమి! చెన్ననగరమున 'రేషనింగు' నియమములజరిపి 'పర్మిటు'లు లేనివారికి సరకు విక్రయింపరాదని పట్టణ వర్తకులనిషేధించునెడల, పరిసరగ్రామములయందు నివాసములు గలవారందరును చెప్పనలవిగాని చిక్కులకు లోనుగావలసివచ్చును. అందుచే వారాప్రదేశముల వదలి పట్టణములోనికి తరలివచ్చుచో నగరమున జనసమ్మర్దము దుర్భరమై ఆహారసమస్యయే గాక, కొత్త గృహసమస్య గూడసంభవించును. ఇది ఒక్క చెన్ననగరమునకేగాదు. పరిసర గ్రామములలోని ప్రజలలో అధికభాగము తామువండించుకొను సరకులను, తయారుచేయు వస్తువులను పొరుగున నున్న బస్తీలకు వచ్చి విక్రయించుకొనుచుందురు. తమకు కావలసిన ఆహారధాన్యాదిపదార్థముల నాపట్టణములనుండియే కొని తీసుకొనిపోవుచుందురు. ఆ పట్టణములనుండి వారిదిసరకువలె ఆహారధాన్యములగాని పోజాలనిచో వారిస్థితి దుర్భరమగును. అందుచే పట్టణములలో 'రేషనింగు' నియమములు జరుపునపుడు, పరిసరగ్రామములలో వసించు ప్రజల ఆవశ్యకతలకుగూడ తగినయేర్పాటు లొనర్పవలసియున్నది. లేనిచో, నీ పట్టణములయొక్కయు పల్లెలయొక్కయు ఆర్థికనిర్మాణమంతయు తారుమారైపోవును. అయినను చెన్ననగరమున గాని, రేషనింగు ప్రారంభముగానున్న ఇతర పట్టణములయందుగాని, అధికారులీవిషయమై ఇంతవర కేమాత్రము శ్రద్ధ వహించినటుల కనుపించదు.

## సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ

### మంత్రుల జీతాల నిర్ణయం

పెషావరు, ఆగస్టు 18:—

ఈవారాళ సరిహద్దురాష్ట్రం అసెంబ్లీలో అరగంటలోపలనే మంత్రులు పుపపాదించిన ఆరు బిల్లులను మూడుసారులున్ను చదివి ఆమోదించారు. ఇవి మిక్కిలి అపూర్వమైన విషయం.

మంత్రుల జీతాల బిల్లులో వక నెలకు ప్రధానమంత్రికి జీతం 1750 రూపాయలు తక్కినమంత్రుల కొక్కొక్కరికి 1500. అధ్యక్షునకు 1250 రూపాయల నిర్ణయింప బడినది. ప్రతిపక్షులపక్షంవారు కూడా సహకరించారు.

## బొంబాయి విశ్వవిద్యాలయమువారికి భూరి విరాళం

బొంబాయి, ఆగస్టు 18:—

బొంబాయి విశ్వవిద్యాలయం రేఖ్న శాస్త్రశాఖకు సంబంధించినట్లు కెమిస్ట్రీలో పరిశోధనలను జరపడంకోసం సర్ కూపోమా మెహతాగారు 7,00,000 రూపాయలు విరాళంగా యిచ్చారని యీవారి విశ్వవిద్యాలయంవారు వైస్ చాన్సలరు బి. జి. వాడియాగారు ప్రకటించారు.

# మదరాసు రేషనింగు ఆర్డరు

## రేషనింగు ఆఫీసరుల నియామకం

మదరాసు, ఆగస్టు 18:—

మదరాసు రేషనింగు ఆర్డరు మదరాసు నగరంలో ఆగస్టు 17 నుండి అమలుపరచవచ్చినట్లు యీ వారం గజిటులో ప్రకటించబడెను. గజిటులో సదరు ఉత్తరువు యిట్లు గలదు:—

1948 మదరాసు రేషనింగు ఆర్డరు 1 వ క్లాజు 3 సబుక్లాజులోగల అధికారమునుసరించి గవర్నరుగారు 1948 ఆగస్టు 17 వ తేదీన సదరు ఆర్డరు అమలు జరుగునట్లు నిశ్చయించిరి.

2 (ఎ) క్లాజు ప్రకారం గవర్నరుగారు, ఇ. డి. శల్వనాయకంగారు, మదరాసునగరం రేషనింగు ఆఫీసరుగ నియమింపబడిరి:—

రేషనింగుకార్డులు

ఈ దినపు 14 గురు ఉద్యోగులును అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులుగ నియమింపబడిరి:—శ్రీయుతులు డబ్ల్యు. ఆర్. కదిరివేలునుదల్యారు, టి. రామయ్యనూరి, డి. రామచంద్రరావు, టి. ఇ. త్యాగరాజపిళ్లై, ఎస్. యు. పరబ్రహ్మనాయకు, ఆర్. శ్రీరంగాచారి, ఎస్. భవానిశంకరు, జె. వెంకయ్య, పి. రంగారావు, ఎం. సత్యరామయ్య, ఏ. రహీముఖాను, ఎం. జె. జాకూబు, మహమదుహుసేన్సాను, షేకుదావూదుగార్లు.

అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులకు ఏ ప్రాంతంలో ఎవరికి అధికారముండునో రేషనింగు ఆఫీసరు నిర్ణయించును.

రేషనింగు ఆర్డరులో 15 క్లాజునందు 3 (ఎ), (బి), II సబుక్లాజులందు, 19 వ క్లాజునందు పేర్కొనబడిన అధికారాలు విధులను నిర్వర్తించుటకు రేషనింగు ఆఫీసరుకి అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులకు సివిలు సప్లయిసు కమిషనరు ఒసంగిరి.

త్వరలో రేషనుకార్డులు జారీ సంగబడును

రేషనింగు పద్ధతిలో నగరం ఏడుసర్కిల్సుగా విభజింపబడినది. (సర్కిల్సు వివరాలు నిన్నప్రకటింపబడినవి.) ఈ ఏడు సర్కిల్సులో నివాసులకు రేషనుకార్డులు ఒకటిరెండురోజులలో అందజేయబడునని తెలియుచున్నది. మూడురోజులలో కార్డుల పంపకం ముగియగలదు. ప్రతిసర్కిలులో తగినన్ని బియ్యం విక్రయశాలలు ఏర్పాటు చేయబడినవి. ప్రారంభపు పనులన్ని కొద్ది రోజులలో ముగియగానే బియ్యం రేషనింగు

ఆర్డరు సవరణలు

మదరాసు రేషనింగు ఆర్డరునకు కొన్ని సవరణలు గజిటులో ప్రకటింపబడినవి. రేషనింగు పద్ధతి అంతయు పరిగ అమలు జరుగుచున్నట్లు తణికీ చేయుటకుకంట్రోలుఅధికారంకలిగియుండు రాష్ట్రీయ పుదురేషనింగు కంట్రోలరు అను ఒక ఉద్యోగిని ప్రభుత్వంవారు నియమించుటకు అధికార మొసంగబడెను. రేషనింగు ఆఫీసరులు అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులు అతని అధికారంక్రింద పనిచేయుదురు.

రేషను కార్డుగలవారు బియ్యం దుకాణం యజమానివద్ద పనిలోనుండినచో యజమాని వద్దనే రిజిస్టరు కావాలి. రెండునెలలు పోయినాక యితర చిల్లరవర్తకులు ఎవరివద్దనైనా రిజిస్టరు కావచ్చును.

రేషనుకార్డులు గలవారు బియ్యపు దుకాణాలలో యీదినుకరీతి రిజిస్టరు చేసుకోవాలి. తాను స్వయంగాపోయి లేక ఏజెంటునిపంపి తనసర్కిలులో ఆనుమతిపైబియ్యం విక్రయించు దుకాణదారునికి తన కార్డు యివ్వాలి. కార్డులు తీసికొనుకాణంపేరు పేర్కొనబడి యున్నను సరే తనకిష్టమగు దుకాణంలో రిజిస్టరుచేసుకోవచ్చును. దుకాణదారుడు రేషనుకార్డు నెంబరు, పేరు పైవిలాసం తన రిజిస్టరులో వ్రాసుకొనును. రేషను పెర్మిటులో రేషనింగు ఆఫీసరువద్దనే రిజిస్టరు చేసుకోవాలని యున్నచో, గృహస్తు ఆఫీసరువద్దకే పోయి పెర్మిటు చూపి రిజిస్టరు చేసుకోవాలి.

## ఎం. ఎస్. ఆనీగారు

### మదరాసు రాక

మదరాసు, ఆగస్టు 19:—

ఇండియా ప్రభుత్వంవారి ఏజెంటును సింహళం పోవుచున్న ఎం. ఎస్. ఆనీగారు నిన్నరాత్రి వాల్తాసుండి మదరాసు వచ్చిరి. వి. విశ్వనాథం ఐ. సి. యస్. గారు కూడ వారితోనే ఆ రైలులో ఢిల్లీనుండి వచ్చిరి. విశ్వనాథంగారు కొలంబోకుగూడవెళ్లుదురు.

ఆనీగారిని పలువురు ఉద్యోగస్థులు ఉద్యోగులు సెంట్రలు స్టేషనువద్ద కలుసుకొని పూలమాలలు తొడిగిరి. వారిలో ఆర్. సూర్యనారాయణ, పి. రాఘవన్నాయకు, రాఘపాషా, కె. గోదండపాణి, జి. డి. విలియమ్సుగార్లు ప్రముఖులు.

ఆనీగారు రండల్సుతోడులోమహారాష్ట్ర భవనమునందు బసచేసి 20 వ తేదీరాత్రి కొలంబోకు పోయెదరు.

# బెంగాలునుంచి ఎగుమతులు ఆగనేలేదు

## సర్ అజీజులుహాకుకు ఫజులలుహాకు జవాబు

కలకత్తా, ఆగస్టు 17:—

సర్ అజీజుల్ గారికి ప్రత్యుత్తరముగ బెంగాలు మాజీప్రధాని ఫజులలుహాక్ గారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు.

బెంగాలుకు వెంటనే యెట్టి సహాయమును చెయ్యనూడదు అనే స్థితిని యిండియా ప్రభుత్వంవారంగీకరించారు. బెంగాలు ప్రభుత్వంవారు అంగీకరిస్తే తప్ప బెంగాలునుంచి ఎగుమతులను చెయ్యమని ఇండియా ప్రభుత్వంవారు అంతఃకరణ సాక్షిగా వాగ్దానం చేసిన తరువాత కూడా ఖారు బెంగాలునుంచి మిక్కిలి దురాశగా ఎగుమతులను చేస్తూనేవున్నారు. ఈవిషయమై నేను గావించిన ఆరోపణలకు సర్ అజీజులుహాకుగారు జవాబు చెప్పనేలేదు. ఇప్పుడు కూడా బెంగాలునుంచి ఎగుమతులు మిక్కిలి విస్తారంగా పోతూనే వున్నాయి. ఇండియా ప్రభుత్వంవారు కోరినందువల్లనే యివి జరుగుతూవున్నాయని వూహించడానికి అవకాశముంది. ఎగుమతులు జరగడంలేదని భారతప్రభుత్వ సభ్యులంతా పుటూపున్నప్పటికీ యిట్టి తులజరుగుతూనే వున్నాయన్నసంగతి తమకు బాగా తెలిసేవుంది. బెంగాలులో యిప్పుడేర్పడిన క్షీణతమైన విషమస్థితికి యిండియా ప్రభుత్వంవారు యీ రాష్ట్రంనుంచి బియ్యమును విస్తారంగా ఎగుమతిచేస్తూ వుండడమే కారణంగాని తానిచ్చిన వుపన్యాసా లెంతమాత్రము కారణం కావని ఫజులలుహాకుగారు వ్రాశారు.

# కొగితం సరఫరా

## కంట్రోలుసంగూర్చి సర్ హైదరీ ప్రసంగం

బొంబాయి, ఆగస్టు 18:—

భారతదేశ వార్తాపత్రికల సంఘంవారి వరపున అధ్యక్షులు అమృతలాల్ సేఠ్ గారు పరిశ్రమల శాఖా కార్యదర్శి ఎం. ఎస్. ఎ. హైదరీగారికి తేనీటి విందుఇచ్చారు. వార్తాపత్రికల కాగితానికి కరిమ్ప్రమాణధరను నిర్ణయించవలెనని, టన్నుకు రూ 400/- గాకుండా 50/- లాభం వర్తకునకువచ్చిన చాలని చెప్పారు. కాగితం సమంగా పంపిణీ చేయబడునట్లు [illegible] ముంబాయి 10 టన్నులకు లోబడక వాడేవారు తా ఆడిటర్సు సర్టిఫికెటు జాబులు చేయించవలెనని పది టన్నులలోపుడి వాడేవారు. ఆడిట్ నుంచి మినహాయించవలెననిరి. పత్రికలకు కాగితం పంపకంలో కాగితం దినమునుచేయించుకోవటానికిలైసెన్సులనిస్తే చదవలెననీ, పత్రికలకే గుత్తకిస్తాడం కూడదనీ చెప్పారు.

### కరాచిపత్రికారచయితల సంఘపు తీర్మానం

కరాచీ, ఆగస్టు 18:—

హిందూ అనే జాతీయపత్రికను తిరిగి ప్రచురించ నివ్వ అనుమతి నిరాకరించిన భారతప్రభుత్వ చర్యను నిరసించుచూ సీనియర్ పత్రికా రచయితల కార్యసంఘమువారొక తీర్మానమును గావించిరి. "అ. భా. వార్తాపత్రికా సంపాదకులసంఘమువారితో ప్రభుత్వమువారొక సంప్రదింపుకు గూడ పెట్టుకొనిరి. 'హిందూ' పత్రికకుగూడా అంగీకారమైనది. ఇట్టి ఎడ భారతదేశంలోని పత్రికలకు కాగితం లేక పోకుండా ఈ చర్య తీసుకున్నామంటూ ఆ పత్రికకు పునర్ముద్రణకు ప్రభుత్వము అంగీకరించినందుట ఆశ్చర్యమనుచున్నది. పెంటనే ఆ పత్రికకు కాగితమైనను నివ్వనక్కరలేదు. ఉన్న కాగితమును కంట్రోలు ఆర్డరుక్రింద ఉపయోగించుకొన అనుమతినిమాత్రము కోరెను. 1942 ఆగస్టు 8వ తేదీన పత్రికలపై గావించబడిన నిర్బంధపు టుత్తర్వులకు ఆనుమతి సూచకముగా ఇతరపత్రికలతోబాటు 'హిందూ' పత్రికగూడా మూయబడెను. 1915 సం॥ నుండి సింధురాష్ట్రవాసులకు సేవచేయుచున్న ఈపత్రికను ఇతరపత్రికలవలెనే ప్రచురించనిచ్చుట ప్రభుత్వధర్మము. ఈ పత్రికకు జరిగిన అన్యాయమును సవరించుటలో అ. భా. వార్తాపత్రికల సంఘాధ్యక్షులూ, ప్రచారశాఖ సభ్యులూ కృషిచేయ ప్రార్థించుచున్నారు.

### హైదరీ సమాధానం

హైదరీగారు సమాధానం చెప్పారు:—

చిన్న పత్రికలకు కాగితం సప్లయి విషయమై సానుభూతితో ఆలోచిస్తాను. నేను ఈ శాఖలో ఉద్యోగంలోకి వచ్చేప్పటికి పరిస్థితులు అసంతృప్తికరంగా నుండినవి. కొన్ని ఇబ్బందులు పడినాక, యిప్పుడు రేషనుకార్డులు గలవారికి కాగితం లభించుచున్నది. కొందరు హెచ్చుగా బాచినవారుకుని తీసుకొని పైవారికి ప్రభుత్వం పంచవలసివచ్చుచున్నది. సరఫరాలో అలస్యము ఆటంకములు ఉండినా, ప్రభుత్వచర్యవల్ల చాల పత్రికలు మూసివేయకుండా ఉండవలసినది.

# ఢిల్లీ యునివర్సిటిలో ముస్లిం ప్రాతినిధ్యము

## భారతశాసనసభలో లీగు-ప్రభుత్వాల బలాబలపరీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

ఢిల్లీ యూనివర్సిటీబిల్లు ప్రభుత్వానికి ముస్లింలీగుకు మధ్యబలమును పరీక్షించువట్టి యైయున్నది. ఉభయపక్షములు హాళముతో ఎదిరిపక్షంయొక్క శాలిమిని విసికించుటకు చూస్తున్నవి.

ఈబిల్లు అసెంబ్లీలో చర్చకురాకపూర్వం ఢిల్లీవాసులు విద్యావిషయమై భారతదేశమున అన్ని ప్రాంతాలవారు యింత ఎక్కువ మంది యీవిషయమున అభిమానం చూపుదురని ఎవరుగాని అనుకోలేదు. స్వల్పప్రాముఖ్యముగల యిటువంటి బిల్లు అసెంబ్లీలో యింతకు పూర్వము ఎన్నడూ యింత ఎక్కువగా వాదోపవాదాలు కలగజేయలేదు. అసెంబ్లీలో చర్చకు వచ్చిన యీ బిల్లు సరఫరాలు వందకు మించినవి. ఈ చర్చలు భీమా చట్టము బిల్లు ఆదాయపన్ను కంపెనీల బిల్లులు చర్చకు వచ్చినపుడు జరిగిన వాదోపవాదములకు సమానముగా నున్నదన వచ్చును. సభ్యులు బిల్లుపై కూట్లాడు నట్లు ప్రోత్సహింపబడుచున్నారు. వారు దీర్ఘ ఉపన్యాసా లిస్తున్నారు. ప్రతి ఇరవై ఓటులకొకటి నబడుచున్నది. 45 నుండికంటే ప్రతిపక్ష సభ్యులు హాజరుగా నుండకపోయిననూ వారు కాలహరణపు ఎత్తులు అవలంబిస్తున్నారు.

యూనివర్సిటీలో మత సంఘాల ప్రాతినిధ్యం విషయమై చర్చలు నిరాటంకంగా సాగెను. గతవారంలో జెరిపిన వాదాలే ఉపన్యాసకులు మళ్లీ యీ వారమున కూడా ఏకరువు పెట్టిరి. పాకిస్థాన్ సిద్ధాంతము రెండుజాతుల సిద్ధాంతము హరిజనస్థానమున్నగు అసందర్భ విషయాలు చర్చలలో లేబడెను. అట్టి విషయాలు బిల్లుచర్చలో అసందర్భమైనవని కూడా కొందరు వెనకటెంటీల సభ్యులు ఆక్షేపించిరి. కాని ప్రయోజనం లేకపోయెను. చర్చమాత్రం దీర్ఘంగానే సాగెను. బహుశా యీ వారమునను యింకొకవారము కూడాను చర్చసాగవచ్చును.

### ప్రభుత్వవైఖరి

యూనివర్సిటీ సంస్థలలో మైనారిటీలకు సరిగా ప్రాతినిధ్యం లేదని ముస్లింలీగు గావించిన ఆరోపణను ప్రభుత్వమువారి పక్షమునకు నియమితులయిన [illegible] తో అట్టి సవరణలను ప్రతిఘటిస్తున్నారు. పై పద్ధతిని గాకుండా ఛాన్సలరు నామినేషనల మూలమున మైనారిటీలకు ప్రాతినిధ్యమిచ్చుట ప్రభుత్వము ఉద్దేశ్యముగానున్నది. ఇందువల్ల ఉభయ పక్షాలు మొండిపట్టుతో తమ బలాబలమును పరీక్ష చేసుకొన పూనుకొన్నారు. నేడు 14 సవరణలు మాత్రమే తిరస్కారమయ్యెను. ఇంకా 80 సవరణలు పరిష్కారం కావలసియున్నవి. బిల్లు మూడోరీడింగు జరుగుటకు కనీసం బహుశా కావలసియుండును. పైగ్రాయి అనుమతి పొందటానికి పూర్వం యీబిల్లు స్టేట కౌన్సిలులోకూడ చర్చింపబడవలసియున్నది. ఆపని కనీసం రెండురోజులు పట్టును.

# ఋణపరిష్కారచట్ట సవరణ

మదరాసు, ఆగస్టు 18:—

మదరాసు వ్యవసాయదారుల ఋణపరిష్కారచట్ట సవరణ చట్టము (1948) గవర్నరుగారి అనుమతిని బడసినది. 1938 చట్టపు సెక్షను 28 ప్రకారం ప్రభుత్వంవారు నిర్ణయించిన నిబంధనలు యీ సవరణ చట్టమందు చేర్చబడినవి. తగవు పరిష్కరింపబడి తగ్గింపబడిన ఋణమొత్తములకొరకు కోర్టునకు అపీలు చేసుకొనుటకును, సదరు నిర్ణయముపై అపీలుచేసుకొనుటకు గూడ సెక్షనులు 18 (1), 19, 20, 22, 23, 24 ప్రకారం పార్టీలకు అవకాశ మివ్వబడియుండెను. సివిలు ప్రొసీజరుకోడు 100 సెక్షను (1) సబుసెక్షనులో పేర్కొనబడిన కారణాలకై హైకోర్టునకు రెండో అపీలు దాఖలు చేయుటకు యీ సవరణ అవకాశమిచ్చుచున్నది. సవరణ చట్టం 27-10-1939 నుండి అమలుజరుగునట్లు నిర్ణయింపబడెను.

కొన్ని వార్తాపత్రికలు చాలా కాగితం తీసుకొని చాటుకుండా అమ్ముకొనుచున్నవి. పత్రికల ప్రచారసంఖ్యనుబట్టి కోటాలు నిర్ణయించబడెను. తరువాత ఇది సరిగా జరుగలేదని ప్రభుత్వము గమనించి. అందువల్లనే ఆడిట్ సంస్థలను పంపగోరిరి. 10 టన్నులలోపువారు వారికి ఇబ్బందులున్నవి. వారికివిషయమై మినహాయింపునిచ్చు విషయము సానుభూతితో నాలోచింతుము. సరఫరాల్గయ విషయమై నిలువలేక మిలిటరీకి కొదవలసి వచ్చింది. కేవలాలో ఎనుమతి అయినవరకు వచ్చినవెంటనే యీ ఇబ్బందితొలగునని తెలుస్తాను.

# బెంగాలులో దుర్భర క్షామము

## సహాయమున్నకై మహిళా సంఘ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 18:—

అ. భా. మహిళాసభయొక్క కలకత్తా శాఖవారు నేడీక్రింది విజ్ఞాపనను గావించిరి:—

బెంగాలులో దుర్భరమగు క్షామము చెలరేగుచుండుటచే లక్షోపలక్షల ప్రజలు అందును ముఖ్యముగా స్త్రీలు పిల్లలు దురవస్థల పాలగుచున్నారు. వీరిగతి విషయమై ఆందోళన నానాటికి హెచ్చుచున్నది. ఆకలి బాధకును, శీతాతపములకును తాళజాలక వందలకొలది స్త్రీలు పిల్లలు కలకత్తా వీధులలో చచ్చిపోవుచున్నారు.

వీధులనుండి శవములను తీసివేయుటకు జరిగిన యేర్పాట్ల విషయమై యిటీవల కలకత్తా పోలీసు కమిషనరు ప్రకటనలు గావించియున్నారు. వీధులలో తిరుగులాడుచున్న పిల్లల సంఖ్య చాల హెచ్చినదనిగూడ ప్రకటన తెలిపియున్నారు. భరించజాలక పోవుచల్ల వీరిలో చాలా మందిని తల్లి దండ్రులే వదలివెట్టిరి. గ్రొత్తగా నుదయించిన ఈ సాంఘిక సమస్య విషయమై ప్రజలు శ్రద్ధ వహింపవలసియున్నది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసములలో స్థితిగతు లింతకంటె దుర్భరమగునని ఆహారశాఖ మంత్రిగూడ చెప్పియున్నాడు.

### సహాయమున్నకై విజ్ఞప్తి

సహాయము చేయగల వారందరు క్షామ నివారణ కార్యములకు తోడ్పడవలెను. నగరమునందలి వివిధవార్డులలోను అన్నము, బట్టలు పంచిపెట్టుటకై సంఘమువారు కేంద్రముల నేర్పరుపదలచుచున్నారు. నిలువనీడలేని స్త్రీలకు, పిల్లలకు యిదివరకే ఒక శరణాలయమును సభవారు స్థాపించిరి. వదలివేయబడిన పిల్లలను సంపన్నులు పెంచుకొనవలెను. లేదా ద్రవ్యసహాయమునేసి అనాథ శరణాలయములలో ఈ పిల్లల పోషణకు తోడ్పడవలెను. (అ. ప్రె.)

## తిండిలేని రోగులకు ఆస్పత్రులలో చికిత్స

కలకత్తా, ఆగస్టు 18:—

ఈనెల 15 వ తేదీరాత్రి మొదలు నేటి వరకున్ను కలకత్తాలో తిండిలేనందున జబ్బుపడినవారిని 127 మందిని చికిత్సనిమిత్తం ఆసుపత్రులలో చేర్చారు. వీరిలో 66 మంది స్త్రీలున్ను బాలామంది బిడ్డలున్ను కూడా వున్నారు. వీరిలో 17 మంది ఆసుపత్రులలో మరణించారు.

కలకత్తా నగరంలో తిండిలేకపోవడం వల్ల జబ్బుపడినవారిని నిన్నను రాత్రి 1 గంటవరకు 91 మందిని చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు పంపారు. ఆసుపత్రులలో వున్నవారిలో యిద్దరిని యిళ్లకు పంపేశారు. ఈ 91 మందిలోను 9 మంది ఆసుపత్రులలో చనిపోయారు.

మొత్తం 256 మందిలోను 31 మంది చనిపోయారు

ఈవారాళ (18 వ తేదీ) కలకత్తాలో మళ్లీ 129 మందిని ఆసుపత్రులలోకి చేర్చారు. 15 వ తేదీనుంచి ఈ నెల యీవారాళ సాయంకాలం వరకున్ను మొత్తం 256 మందిని చేర్చబడిరి. వీరిలో 21 మంది ఆసుపత్రులలోచనిపోయారు.

### నిరాధారులకు ప్రత్యేకవసతి

కలకత్తా, ఆగస్టు 18:—

ఇటీవల చేయబడిన నిరాధారుల ఆర్డినెన్సు ప్రకారం గత రెండు వారాలలోను కలకత్తా నగరంలో పోలీసువారు 700 మందిని స్వామలు మేజస్ట్రేటువద్దకు తీసుకొనివెళ్లారు. వీరు నిరాధారులు మేజస్ట్రేటు నిర్ధారణ చేసినందున వీరి నందరిని వీరికోసం నేర్పరచబడిన ప్రత్యేక వసతిగృహంలో వుంచారు. ఈవారాళ 50 మందిని తీసుకొనివెళ్లారు. వీరిలో 21 మంది నిరాధారులు కారని మేజస్ట్రేటు నిశ్చయించినందున వారిని వదిలేశారు. తక్కిన 32 మందిని ప్రత్యేక వసతిగృహంలో వుంచారు. ఇప్పుడు యీ వసతి గృహంలో మొత్తం 694 మంది వున్నారు.

### రిజర్వుబాంకి కొత్తగవర్నరు

ఢిల్లీ, ఆగస్టు 18:—

సి. డి. దేశముఖు, సి. ఐ. ఇ. గారు యీనెల 11 వ తేదీని ఇండియా రిజర్వుబాంకి గవర్నరుగవునని వదీంచారు. ఈ నెల 16 వ తేదీని సి. ఆర్. శ్రీధర, వజీరుహుసేన్సాను, సి. ఐ. ఇ. గార్లు డిప్యూటీ గవర్నరు పదవులను వహించారు అని యీవారాళ ప్రకటించారు.

### జనరలు ఆసుపత్రిలో డిటెన్యూలు

మదరాసు, ఆగస్టు 18:—

ఈ నెల ప్రారంభంలో అమరావతినుండి మదరాసు

# కర్నూలులో రేషనింగుకై ఏర్పాటులు

## ధాన్యంవంపకం సందర్భములో ఒకస్త్రీకి దెబ్బలు

(మా విశేషరులవద్దనుండి)

కర్నూలు, ఆగస్టు 16:—కర్నూలులో రేషనింగుప్రవేశపెట్టుటకు పూర్వము, యింతకుపూర్వం మున్సిపాలిటివారు తీసిన లెక్కలు సరిగాలేనందున పట్టణమంతయు యీ నెల 22 వ తేదినాడు నెలకు రూ 100/- లకంటే యెక్కువ లేకను తీయువారందరు వివిధ ప్రాంతములలో తిరిగి లెక్కలు తీయుదురు యీ విషయమై జిల్లా కలెక్టరుగారు వేర రక్షణ నిబంధనలు 116, 117, 118 సెక్షన్ క్రింద ఒక ఉత్తరువువేయుచు ప్రతియింటిలో యెంతధాన్యమున్నది, వారు మామూలుగా తిను ఆహారమునకు కావలసిన ధాన్యములు, యింటిలోనుండువారిసంఖ్య, మొదలగు వివరములను లెక్కలు తీయుటకు వచ్చు అధికారికి తెలుపవలసియున్నది.

### ధాన్యంస్వల్పై ఏర్పాటులు

ప్రస్తుతం పట్టణమునకు కావలసిన ఆహార వస్తువులు, వచ్చుచున్నప్పటికిన్ని ప్రజలు కొనుకలిగినంత సరకు వారికి యివ్వబడనందున ఆహారవస్తువులకై ప్రాకులాడుడము మామూలు మోస్తరుగానే యున్నది. యీ వారము రోజులనుండి కర్నూలు హోల్సేల్ కో ఆపరేటివు స్టోర్సువారి చే యేర్పాటు చేయబడిన డిపోలలో ప్రతినిత్యము 55 బస్తాల జొన్నలుగాని సజ్జలుగాని సరఫరాచేయుచున్నారు. ఇవిగాక సదరు డిపోలలో 22 బస్తాలబియ్యముకూడ విక్రయించుచున్నారు. యివంతయుగాక హనుమాన్ కో ఆపరేటివు స్టోర్సులో మెంబర్లకు మరియు తెరప్రభుత్వ కార్మికులకున్న బియ్యము అమ్మబడుచున్నవి. యీ యేర్పాటులన్నియున్నప్పటికిన్ని ప్రతిబుధ, శనివారము రోజులలో హనుమాన్ కో ఆపరేటివుస్టోర్సు దగ్గర మెంబర్లు కానివారలకు బియ్యము యివ్వనపుడు సుమారు 300 లేక 400 ప్రజలు వచ్చుచున్నారు.

### ప్రజలపై పౌర్జన్యం జరుపరాదను సూచన

మొన్న శనివారంనాడు సాయంత్రం 8 నుండి రాత్రి 8 గంటలవరకు 80 బస్తాలధాన్యము విక్రయించవప్పటికిన్ని యింకను ప్రజలు వచ్చుచుయుండిరి. జిల్లాకలెక్టరు శ్రీ యం. శేషాద్రిగారు మొన్నటిదినం హనుమాన్ కో ఆపరేటివు స్టోర్సుకు వచ్చి స్వయముగా తనిఖీచేసిరి. యీ దినం మా విలేఖరికూడ డిప్యూటీసూపరింటెండెంటుగారిని కలుసుకొని ప్రజల రక్షణకొరకై పోలీసుబందోబస్తు డిపోల దగ్గర ఎక్కువచేసి వారిప్రజలను కొరడాలతో కొట్టుట, తిట్టుట మొదలగునవి మానకొనవలెనని తెలిపెను. యీ దినం వారు స్వయముగా వచ్చి డిపోలను చూచెదనని తెలిపిరి.

### శ్రీకిగాయాలు

నిన్నటిదినం బుధవారపేటలో నున్న డిపోదగ్గర బియ్యముకొరకై వచ్చియుండిన సుంకలమ్మ అను 22 సంవత్సరాలు వయస్సుగల స్త్రీ కట్టెజబ్బలు తిని తీవ్రగాయాలకు పాలై ప్రస్తుతం ప్రభుత్వఆస్పత్రిలో చికిత్స పొందుచున్నది.

### హెూసపేటలో బియ్యంఅలజడి తగ్గింది

ఆగస్టు 16:—ఇచ్చటి కో-ఆపరేటివ్ స్టోర్సువారికి రావలసియుండిన కోటా బియ్యము వచ్చినవి. రూపాయికి శిక్షపడి పంతుం స్టోర్సుయందునను, తాలూకా కచేరియందునను విక్రయించుచున్నారు. బియ్యపు అలజడి కొంతవరకు తగ్గినది.

ఈ పట్టణమున రేషనింగు అమలు జరుపుటకుగాను మునిసిపల్ అధికారులు జనాభా లెక్కలను వ్రాసికొని పోవుచున్నారు.

### స్టాండర్డు గుడ్డ

మిల్లు స్టాండర్డుబట్టల దుకాణములు రెండు తెరువబడినవి. ఇందున అన్నియును కేవలము తెల్లబట్టలు చీరలు పుడవలు రంగుబట్టలు సహితము ఇచ్చులో పచ్చులనున తెలియుచున్నది.

గత నాలుగైదురోజులుగా ఎండలు తీవ్రముగా కాయుచున్నవి. ఇంతవరకును పైర్లు బాగుగా నున్నవి. వర్షము ఒకవారములోపల రానిచో పైర్లు ఎండిపోవునని రైతులు ఆందోళనపడుచున్నారు.

### తాడేపల్లిగూడానికి కొత్తగోదాం ఆఫీసరు కార్యాలయం మార్పు

ఆగస్టు 17:—తాడేపల్లిగూడెం గ్రేయిను పప్పులను ఆఫీసు అసిస్టాంటుగా యున్నటి వేజవాడ మార్చబడెను. ఆఫీసు సిబ్బంది యావత్తూ కుటుంబములతో వేజవాడ చేరుకున్న వారమురోజులలోనే తిరిగి ఆఫీసు తాడేపల్లిగూడెం మార్చబడినట్లు టెలిగ్రాములు వచ్చులచేత సదరు హేలు అందరూ మరల వచ్చివేసుకొనిరి. ప్రె. ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు గ్రేయిన్ పర్చేసింగు ఆఫీసరుగా పనిచేయుచున్నారు.

# రాయలసీమవాసుల కర్తవ్యం

## క్షామబాధనివారణకై సహాయపడవలెను

పత్తికొండవాస్తవ్యులు శ్రీ వసం శంకరశర్మగారు ఇటు వ్రాయుచున్నారు:—

క్షామపీడితులైన మన రాయలసీమవాసుల సహాయార్థము, ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ విజయనగరం మహారాజకుమార్ సర్ విజయారావుగారు ఆంధ్రదేశమంతయు దిరిగి సుమారు 80,000 రూపాయలవరకు వసూలు జేసినట్లు పత్రికలలో చూచుచున్నాము. శ్రీ సర్ విజయారావుగారి మహోపకారము, రాయలసీమ వాసులెన్నడును మరువజాలరు. అయితే నాదొకవిన్నపము తెల్పుచున్నాను. ఏమన మన రాయలసీమలోనే కరువుయేర్పడినది. ఈ సీమలోనే ఫ్యామిన్ పనులు జర్గుచున్నవి. మన నీదప్రజలే కరువు బాధ నొందుచున్నారు. ఇందులో కరువు నీదలను బాధించునుగాని ధనవంతులను యేమి సేయజాలదు. మన రాయలసీమలో ధనవంతులనేకులున్నారు. నీదలను రక్షించునంతటి సామర్థ్యముగలవారుగా నున్నారు. వారలందరు 2, 3 సంవత్సరములుగా కరువు యేర్పడినందున ధాన్యము లేదని జెప్పగల్గుదురు. కాని, భూతదయ గల్గినవారము మనము. మన తోడి సోదరులకు తిండి జెట్టలేని స్థితిలోనున్నామా, లేమా యోచించుకొనుడు పరులకో లేక యేమూరదేశవాసులకో సహాయముచేయుమన్న కొన్ని సాకులు జెప్పి మనము తప్పించుకొనవచ్చునేమోగాని మన వారలకు పరదేశవాసులు సహాయము సేయుచుండ మన మూరకుండుట సమంజసమా మన ఇంటిప్రక్కన యేడుచున, పెనుకనున్న మన సోదరసోదరీమణులు బాల, వృద్ధ, కుంటి, జెవుటి, కురూపులు అన్నమో రామచంద్రా యని ఏడ్చుచుండగా మన మాధ్వనుల వినుచు సహింప ధర్మమా?

ప్రభుత్వము వారు సాధ్యమయినంతవరకు డబ్బును వెదజల్లి అనేక లక్షలకొలది ప్రజలను కరవుబారి నుండి తొలగించుటకు పనులు గల్పించి రక్షించుచున్నారు—ధాన్యమును సప్లయి చేయుచున్నారు. కాని, కడుపారతిండియనుట లేదను ధ్వనిమాత్రము తగ్గలేదు—ఈధ్వని తగ్గు విధానమును సోదరులారా ధన ధాన్య వస్త్రములచేత నీదలను పోషింపుడు. ప్రతివారల ఇయ్యది నాకుటుంబ పోషణమనియు నా బిడ్డాభార్యలనియు తలంచి ఉదారభావముచేతనైనకొలది మీరును మీస్నేహితులను కేరి ప్రతిగ్రామములలో సంఘములను జెలకొల్పి నిధిని సమకూర్చి విరామము లేకుండా ప్రచారము సల్పి వసూలైన ధనధాన్యవస్త్రములను ఆంధ్రపత్రికలో ప్రకటనజేసి ఆంధ్రపత్రికా కార్యాలయమునగల రాయలసీమ క్షామనిధికిపంపి నీదప్రజలను రక్షించుపుణ్యమును సంపాదించి కీర్తిని బొందుదురుగాకయని వేడుచున్నాను.

## క్షామనిధికి ఉయ్యూరు షుగరుమిల్లువారి విరాళం

ఉయ్యూరు, ఆగస్టు 17:—

ఉయ్యూరు షుగరుమిల్లు పాలకవర్గము వారగు కె. సి. పి. కంపెనీ డైరెక్టర్లు శ్రీ చల్లపల్లి రాజావారి అధ్యక్షతన సమావేశమై రాయలసీమ క్షామనివారణనిధికి రెండు వేల రూపాయలు విరాళము మంజూరుచేసినారు. శ్రీ చల్లపల్లి రాజావారును శ్రీ అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారును ఈ నిర్ణయానికి ముఖ్యకారకులు, త్వరలో సర్ విజయగారికి చెక్కు బంపబడును.

## కర్నూలులో సహకారశాఖ రిజిస్ట్రారు

కర్నూలు, ఆగస్టు 17:—

మదరాసు రాష్ట్రసహకార సంఘముల రిజిస్ట్రారుగారగు శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ బి. సి. యస్. గారు నిన్నటి దినమున కర్నూలు కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకును తనిఖీచేసి చేనేత పారిశ్రామికుల సంఘములకు యివ్వబడుచున్న అప్పులకు నూటికి రూ 5/- నుండి వడ్డిని 4½ తగ్గించవలసినదనియు, ఫీగ్సను డిపాసిట్టులపై యిచ్చు వడ్డీ రేటులను కూడ తగ్గించవలసిన పనియు ఉత్తరవులు చేసిరి.

రాష్ట్రసహకారసంఘముల రిజిస్ట్రారు శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ గారు నిన్నటి దినమున కర్నూలు కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకును తనిఖీచేసి చేనేత పారిశ్రామికుల సంఘములకు యివ్వబడుచున్న అప్పులకు నూటికి రూ 5/- నుండి వడ్డిని 4½ తగ్గించవలసినదనియు, ఫీగ్సను డిపాసిట్టులపై యిచ్చు వడ్డీ రేటులను కూడ తగ్గించవలసిన పనియు ఉత్తరవులు చేసిరి.

రాష్ట్రసహకారసంఘముల రిజిస్ట్రారు శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ గారు నిన్నటిదినమున కర్నూలు కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకును తనిఖీచేసి చేనేత పారిశ్రామికుల సంఘములకు యివ్వబడుచున్న అప్పులకు నూటికి రూ 5/- నుండి వడ్డిని 4½ తగ్గించవలసినదనియు, ఫీగ్సను డిపాసిట్టులపై యిచ్చు వడ్డీ రేటులను కూడ తగ్గించవలసిన పనియు ఉత్తరవులు చేసిరి.

# అనుమతిలేనిది ధాన్యం విక్రయింపరాదు

## వెనుకొండ సబ్ కలెక్టరు ఉత్తరువు

(మా విలేఖరులవద్దనుండి)

వెనుకొండ, ఆగస్టు 17:—

ఈ డివిజన్ యందు గడచిన మేనెలయందు, వర్షమువల్ల కొన్ని చెఱువులకు కొంత నీరు వచ్చియుండినందున, భావులక్రింద, బాగి, జొన్నలు, వాటియుండిరి. తరువాతి వర్షమేరాకపోవుటవల్ల భావులక్రింద పెట్టబడిన పంటమాత్రము, రోయబడుచున్నవి. ఈ పంటకూడా తృప్తికరముగా లేదు.

### సబ్‌కలెక్టరుగారి యుత్తర్వు

ఈ డివిజన్ సబ్‌కలెక్టరు శ్రీ వి. యస్ నాయర్ ఐ. సి. యస్. గారు, యీ క్రింది యుత్తర్వు చేసియున్నారు. "రైతులు, తమ పంటలనుకోసి, బాగుచేసినవిదప తమ స్వాధీనమందున్న ధాన్యములను, రివిన్యూ యిన్స్పెక్టరుగారి హోదాగల తక్కువకాకుండ రివిన్యూయుద్యోగస్థుని, వ్రాతమూలకమైన యుత్తర్వులేనిది విక్రయించరాదు యదేచ్ఛగా విక్రయించరాదు" అని పైయుత్తర్వు రైతులు, తమకు యెకుకువగా యున్న ధాన్యము (అనగా కుటుంబమునకుగాను యుంచుకొని మిగిలిన ధాన్యము) తన యిష్టము వచ్చిన వర్తకునికి అమ్మక, తనకు సమీపమున నున్న నీదల ధాన్యము కిపోకు అమ్ముకలెడను ఉద్దేశముతో చేయబడినదని సబు కలెక్టరువారు తెల్పిరి.

### వవుక ధరల డిపోలు

ఈ డివిజనయందు 70 "చౌక ధరల డిపోలు" పనిచేయుచున్నవి. ప్రతి డిపోలోనున్న, పరిసర గ్రామములకు, ఆహార ధాన్యములు చౌక ధరలకు, ప్రతి మనిషికిగాను 1 రూపాయకు వారమున కొకసారి యివ్వబడుచున్నది. అప్పుడప్పుడు ఈ డిపోకు సంబంధించిన మెంబర్లుపరిసరగ్రామములకు వెళ్లి ఆచ్చట యున్న ఎక్కువ ధాన్యమును, ఆ గ్రామవాసులకు, అక్కడనే చౌక ధరలకు విక్రయించుచున్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, రూపాయకు 4¾ సేర్లుయున్న, బియ్యము 3½ సేర్లు, దిల్లీ గోధుమలు 3 సేర్లు యున్న, అమ్మబడుచున్నవి.

## రాష్ట్ర గ్రంథాలయసంఘాధ్యక్షుని సంచార కార్యక్రమం

తెనాలి, ఆగస్టు 17:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు ఈ క్రింది ప్రదేశములలో పర్యటన చేసెదరని గ్రంథాలయసంఘకార్యదర్శి వ్రాయుచున్నారు:—

21-8-43 గోవాడలో శ్రీ రాజరాజనరేంద్ర గ్రంథాలయ రజతోత్సవము. 22-8-43 అమృతలూరు 23-8-43 గోవాడలో తెనాలితాలూకా గ్రంథాలయసంఘ సమావేశమున నుపన్యసించుట. 24-8-43 తురుమెళ్లలో బహిరంగసభ. 25-8-43 రేపల్లెలో శ్రీ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయవార్షికోత్సవము. 26-8-43 ఈపురుపల్లి 27-8-43 ఉదయము—కూచిపూడిసాయంత్రము చేతపూడి. 28-8-43 ఉదయము—పేటేరు సాయంత్రం పల్లెకోన. 29-8-43 ఉదయం—సూరేపల్లి సాయంత్రం, కోళ్లపర్రు. 30-8-43 ఉదయం—భట్టిప్రోలు మధ్యాహ్నం 3 గంటలకు తెనాలిసంస్కృతకళాశాలలో గుంటూరుజిల్లా గ్రంథాలయ సేవకుల యిష్టాగోష్ఠి సాయంత్రం తెనాలిలో బహిరంగసభ.

### గుంటూరు పోస్టలుగుమాస్తా అరెస్టు

గుంటూరు, ఆగస్టు 18.—

శ్రీయుత సర్వభట్లు, తత్కాలిక పోస్టలు గుమాస్తా మొన్న పోలీసు వారిచే అరెస్టు చేయబడి రిమాండులో వుంచబడెను. ఇతనిపై మోపిన నేర మేమన, మనియార్డరులు వ్రాసి, అందులో వ్రాయబడిన మొత్తమును, లెక్కలలో వ్రాయక, ఆ సొమ్ము తన స్వాధీనములో యుంచుకొని, దుర్వినియోగము చేసినాడు. పోలీసువారు కేసు విచారణ చేయుచున్నారు.

### శ్రీ తాడేపల్లి వెంకటరాధాకృష్ణమూర్తిగారి అరెస్టు

తెనాలి, ఆగస్టు 18:—

తాడేపల్లి తాలూకా చెరుకుపల్లి రిజిస్ట్రారు ఆఫీసు తనులెట్టెర కేసులో ముద్దాయిగా చేర్చబడి నాటినుండి నేటివరకు కనబడుచక పరారీలో నున్న శ్రీ తాడేపల్లి వెంకటరాధాకృష్ణమూర్తిగారిని మహారాజ్ పూలులో అరెస్టుగావించి నిన్నటిరోజున తెనాలికి తీసికొనివచ్చిరి.

# ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

### పుయ్యూరు

ఆగస్టు 17:— యీ రోజు వుదయము పుయ్యూరులోని మంచినీళ్ల బావిలో ఒక స్త్రీ శవము కుళ్లిపైకి తేలియున్నది. పూరందరు ఆ బావినుండి నీళ్లు తెచ్చుటమాని మరొక బావికి వెళ్లుచున్నారు. మరణించినది. యీ వూరిలోని మేదర స్త్రీ అని కొందరంటున్నారు. యింక పోలీసు విచారణ గావలేదు.

### భీమవరం

ఆగస్టు 15:—గత సంవత్సరం లో డిప్యూటీ కలెక్టరుగారైన శ్రీ చల్లారావుగారిచే స్థాపింపబడిన జూపూడి గంగయ్య మెమోరియల్ స్కూలుకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ అనుమతి యిచ్చినట్లు అర్డర్లువచ్చినవి. సదరు స్కూలుకు 50 వేల రూపాయలవరకు నిధినిస్తూ శ్రీ జూపూడి కేశవరావు జమీందారుగారు ఒక కమిటీని నియమించి ఆ ఆస్తులను వారి పేర రిజిస్టరీ చేసినారు. ఇప్పటికి పురుషులో 26 సంవత్సరముల కాలముక్రిందట స్థాపించిన స్థానికమిషన్ స్కూలు ఉండగా ప్రథమదర్జా గవర్నమెంటువారి అనుమతి పొందిన ప్రైవేటు మిడిల్ స్కూలు యిదియే.

### తాడేపల్లిగూడెం

ఆగస్టు 17.—యీ గ్రామములో కట్టా సుబ్బమ్మయింటిలో జరిగిన కేసు సందర్భములో తాడేపల్లిగూడెంపోలీసువారు 1. దొడ్డి వెంకయ్య (తాడేపల్లిగూడెం), 2. రామదాసు (జువ్వలపాలెం), 3. వెంకట్రాజు (రాయలం), అను వార్లను అనుమానముమీద అరెస్టుచేసి రిమాండునందుంచిరి.

గతరాత్రి సుమారు ఒంటిగంటవేళ యీ గ్రామములోని తూర్పుపేటలో అలివేలమ్మయ్యయింటికి నిప్పంటుకొని ఆ చుట్టుపట్లనున్న సుమారు 8 యిళ్లు పరకురాము ప్రతి అయినవి. నిద్రావస్థలోనున్న ఆయిళ్ల వారందరు పిల్లలతో అతికష్టముమీద ప్రాణం రక్షించుకొని యితరులబడిరి. పోలీసువారు పరియాప్తు చేయుచున్నారు.

### పెద్దాపురం

ఆగస్టు 17:—నిన్న సాయంకాలము స్థానిక కోఆపరేటివు అర్బన్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ ముప్పన చినఅంకయ్యగారు శ్రీ కంభంపాటి చక్రపతిరావుగారి (జిల్లా కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకి వైస్‌ప్రసిడెంటు) అధ్యక్షతను గొప్ప సభను ఏర్పాటుచేసిరి. సభకు రావుసాహేబు శ. సుబ్రహ్మణ్యం వాయారు (నవాబు వాయింటు రిజిస్ట్రారు మద్రాసు) వారును రాజమండ్రి రిజిస్ట్రారు రామారావు నాయుడుగారు వచ్చిరి. యీ గ్రామములో సహకారసంస్థలు బాగుగా నడ్చుచున్నవనియు, బ్యాంకిని, దేవాంగసంఘ స్టోర్సును వృద్ధిపొందించుటకు తగు ఏర్పాటులు చేసిరి. ప్రస్తుతములోవున్న స్టోర్సు కాక మరి రెండు స్టోర్సు (రామారావుపేట, బజారులోను) పెట్టుటకు నిర్ధారణచేసిరి.

## అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 19:—

(1) అత్యధిక (2) అల్పోష్ణతలు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు ఆగస్టు 15 వ తేదీ ఉదయం 8 గంటల వరకు తెల్కలు దినపత్రికటింపబడియున్నవి.

| | (1) | (2) | (3) |
|---|---|---|---|
| అలహాబాదు | 88 | 88 | 0 |
| బొంబాయి | 85 | 77 | 0 1 |
| కలకత్తా | 91 | 81 | 0 |
| కాన్పూరు | 86 | 77 | 0 1 |
| కటకం | 92 | 76 | 0 4 |
| డార్జిలింగ్ | 65 | 56 | 1.2 |
| న్యూఢిల్లీ | 91 | 76 | 0.4 |
| జేకాబ్ డన్ | 77 | 71 | 1.1 |
| జబల్‌పూర్ | 98 | 80 | 0 |
| కరాచి | 88 | 75 | 0 |
| లాహోరు | 99 | 83 | 0 |
| లక్నో | 85 | 77 | 0.1 |
| మదరాసు | 94 | 76 | — |
| నాగపూరు | 92 | 75 | — |
| పాట్నా | 85 | 78 | 0.1 |
| పెషావరు | 100 | 79 | 0 |
| షిలాంగ్ | 72 | 61 | 0.8 |
| సిమ్లా | 65 | 59 | 0.7 |

## మదరాసు ధరలు

### వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 19:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

| | | |
|---|---|---|
| క్రొత్తరకం మెషిన్‌పప్పు | ఆఫీసురకం | |
| ,, ,, ,, | 82-0-0 | 82-10-0 |
| ,, బజారుధర ,, | 84-8-0 | 86-0-0 |

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాకులేదు

| | |
|---|---|
| ఎక్స్ పెల్లర్ | 160-0-0 |
| టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి | 15-6-9 |
| ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం | 190-0-0 |

### పక్కిర

| | | |
|---|---|---|
| కాన్పూరు | 48-15-3 | 45-5-9 |

### బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 19 — 1-0 గం.

| | | |
|---|---|---|
| పసరకము 1-కి (బోకు ధర) | 51-0-0 | |
| పసరకము 1-కి (బిల్లర ధర) | 51-4 0 | |
| పట్టా బంగారు (తులం) | 70-8-0 | |
| గోల్డు మూసా తులము 1-కి | 70-0-0 | |
| సీమ వండి తులము 100-కి (రెడి) | 109-8-0 | |
| వెండి తులం 1-కి | 1-1 9 | |

### ధాన్యపు ధరలు

మద్రాసు, ఆగస్టు 19:—

| | | |
|---|---|---|
| కందిపప్పు (ఆగ్రా) 195 | స్టాకులేదు | |
| పంజాబు సెనగలు 205 | 32-8-9 | 33-0-9 |
| ,, సెనగపప్పు 205 | 40-0-9 | 40-8-9 |
| హిందుస్తాన్ సెనగలు 205 | స్టాకులేదు | |
| ,, సెనగపప్పు 205 | ,, | |
| పశాణి (195 పౌ) | 29-0-9 | |
| కందులు (200 పౌ) | 31-0-9 | |
| ఉద్దులు (226 పౌ) | 31-8-9 | 32-0-9 |


# లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకువెళ్లి పరీక్షకు లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని". హకీమ్ ఎం. వి. రజిక్ కరాచి. "అనేక హృద్రోగ గ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ.డి. శర్మ ప్యారీ మరివ్. "దీనికి సరియైనమందు లోకములో లేనేలేదు." "మా కిమ్ ఎ.ఎచ్. ఖాన్ జహంగీర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

### గ్యారంటీ:

ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు దరము మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని సిఫారసుచేయుచున్నారు.

నేను సివిల్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. దురదృష్టముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు ఫలితము లేకపోయెను. అదృష్టవశాత్తు గత్తెపేవరులో ఒక్కమహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనిని జాగ్రత్తగా పరీక్షించి, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేత్రరక్షణకు ఒక మందును, పైపూతకు ఒక మందునను తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 తేదులపాలు తీర్థమాడేనుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందితిని. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్థరులతో అడ్వాన్సు పంపరలేను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కాప్టెన్ బి. హెచ్. భార్గవ ఐ.ఎం.ఎస్. శాలాఘాట్, (అస్సాం).

యిట్లు వ్రాశారు:—

సంసారసుఖం అనుభవించుచున్న నీవారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవశరీరంమీద విద్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను వాడి రోగులపై వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నాకసలు ఇండియాలో తయారుచేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పై పూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

**DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA,**
Dist. GURDASPUR, **PUNJAB.**

దరుల్-షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

# జపాను కొకఫిరంగిగుండు

ఇది వివిధాంగాలుగల యుద్ధం. తుపాకులూ, టాంకులూ, విమానాలూ, నౌకలూ దేశరక్షణకు ప్రత్యక్ష సాధనాలు. విశ్వాసమూ, దీక్షా, పౌదుపూ అంతగా ప్రత్యక్ష సాధనాలు కానప్పటికీ, వీటిప్రాముఖ్య మేమాత్రమూ తక్కువకాదు.

భారతరక్షణకుగాను సైనికశాఖ కెంత వస్తుసామగ్రి అయినా కావాలి. ట్రక్కులూ, రేడియోలూ, గుడ్డా, బొగ్గూ, ఉక్కూ, రంగులూ, చివరకు సబ్బూ, టూత్ పేస్టూ వారి కవసరం. మనం రోజూ బజారులో కొనే వస్తువులే వారికి కావాలి. వస్తువులు కొనటంలో మనం మనదేశరక్షణకొఱకు యుద్ధం తగలడాడు. అన్నివస్తువులూ కొనలనుకొనే అత్యవసరమైనగెలుపులేకుండా చేసుకొనేకంటే, మనం కొన్నివస్తువులు లేకుండానే జరుపుకుందాం.

ఇదే సర్వవ్యాపక యుద్ధమంటే! దీనితత్వం మన శత్రువు లెంతవరకు గ్రహించారో మనమంత గ్రహించలేకుండా ఉన్నాం. మనం వారిని సమగ్రప్రయత్నంతో ప్రతిఘటించుతున్నామనిజపానీయులకు తెలియనివ్వండి. దృఢప్రయత్నంతో టీ. తబ్బుతో టీ జపానీయుల హృదయకుహరాలలోకి ఫిరంగిగుండ్లు పేల్చగలుగుతాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లు
...లేక డిఫెన్స్‌లోన్స్
తప్పకుండా కొనేముందు — కొంచెం యోచించండి

సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10-అమీద పదిసంవత్సరాలతో రూ. 3/8 ఇ లాభము.

C. P. U. 27 TG.



# రక్త-దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

**DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.**

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్).

బ్రాంచి: సుకరంజాహీరోడు, వరంగల్.

# భరతదేశ శాంతిదూత

## మహాత్మునికన్న మిన్నఎవడు

### రైటానరబిల్ శాస్త్రి ప్రకటన

బొంబయి, ఆగస్టు 18:—

ప్రపంచశాంతి సమావేశమునకు భారతదేశము మహాత్ముని శాంతిదూతగ పంపవలెనని శ్రీ రైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు లోగడ ఒక సూచన చేసిరి. ఆ సూచన చోద్యంగా ఉందనీ, భారతదేశంలో అధిక సంఖ్యాకులు దాన్ని హర్షించరనీ సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడ్‌గారు 'ఫ్రీప్రెస్ ఆఫ్ ఇండియా'లో గతవారం వ్రాశారు. దానికి సమాధానంగా రైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారిల్లా వ్రాస్తున్నారు:—

స్వపరభేదమెరుగక, "నాది" అనునదిలేక, పరులదిగోరక, జగత్తే తనకుటుంబంగా ఎంచుకొన్న మహాత్ముని కన్న భారతదేశం శాంతిదూతగ ఉంచ అర్హుడెవడు? మహాత్ముడు సత్యమును స్పష్టముగ చూడగలడు. అవసరతమాసత్యపథగామి భగవంతుడన్నకే తప్ప నరులకన్న వెరువనివాడు. స్తుతులకు తబ్బిబ్బుకాడు. ధనధాన్యాది కానకలకే కానబడువాడుకాడు. నిర్భంధములకు చలింపడు. అట్టి మహాత్మునికన్న శాంతిస్థాపన సమాలోచనకంటే మహత్తర కార్యమునకు వేరొక వ్యక్తి ఏడీ? ప్రపంచమంతటనూ మహాత్ముడన్న ఎట్టి భక్తి ప్రపత్తులుగలవో శ్రీ సెటల్వారు గుర్తించలేదు.

విశ్వమానవప్రేమమూర్తి అనీ, శాంతిమూర్తి అనీ జైనాంశసంభూతుడనీ ప్రపంచమంతయు అతన్ని ప్రశంసిస్తారు. ప్రపంచశాంతి మానవ సౌభ్రాతృత్వము సర్వమానవప్రేమ, ఇదియే అతని జీవితసందేశం. అని తీర్చి రూపురేఖలు దాల్చుచున్నపుడు అతడు వాటికి దూరమెట్లు? ప్రభుత్వమే అతని బంపిన ఆప్రతిష్ఠ అంతయు వారికే దక్కుతుంది వారు అల్లా చెయ్యకపొయ్యినా ఆయన అక్కడ ఉండవలసిందే. ఉత్తములైనవారు అతనిని అర్థించి అతను చెప్పింది వింటారు. చిక్కు సమస్యలలో అతని హితవును కోరుతారు. ఇంతకన్న ఉత్తమతర అవకాశము అతనికి చిక్కదు. ఓడిపోతానని చెప్పటకు ఇతరులు ప్రతిపక్షపు భంగకరమనుకుంటారు కాని అతనికి గెలుపోటములు సమానము. శాంతిసమాలోచన కగు మహత్తర ముహూర్తము రావలెను కాని శోకతప్తమైన ప్రపంచము అతనిని పిలవకుండ నుండదు. అట్టితరి అతను వెనుకాడునా? అతని శిష్యులగలవా లెవరూ?"


## ప్రకటన

నుప్లవప్లేరులో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంత భాగ్యతకై అమ్ముటకు 18-8-43 నుండి శ్రీ ముంజులూరి సర్వనారాయణమూర్తిగారి స్థానే శ్రీ కనకమేడల వెంకటసుందరంగారికి మా న్యూస్ ఏజంటుగా నియమించినారు పిదపకు శ్రీ సత్యనారాయణమూర్తిగారే మా న్యూస్ ఏజంటుగా నుందురు.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

## ఉచితము

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

సుందర యువతీమణుల ఫోటోలు ఏజనకు 8 లు. 6 ఆ॥ స్టాంపులు పంపినచో శాంపిళ్లు పంపబడును. ఒకమాట కొన్నచో రు 2 ఖరీదుగల ఒక బుడ్డి నూరిజహాన్ స్నో బ్యూటీ క్రీం ఉచితముగా యివ్వబడును. 10 (2-80)

EAST & WEST TRADING Co., P.B. No. 282 (A. Pm.) Lahore.

## కాశ్మీర్

దగ్గులఅమోఘనివారిణి

పోడిమితో సరియైన బిడ్డల ఆహారము

Sunshine

ఇండియాలో అన్ని దోట్లను వినియోగా దొరకుచున్నది


# సిసిలీయుద్ధ పరిసమాప్తి

## మెస్సీనా జలసంధివద్ద ఫిరంగి యుద్ధం

లండను, ఆగస్టు 18:—

సిసిలీ యుద్ధపరిసమాప్తిని గురించి ఇటాలియను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

గత 40 దినములనుండియు బ్రిటిషు సేనలతోను అమెరికను సేనలతోను విధివిరుద్ధం లేకుండా జర్మను సేనలన్నిటి ఇటాలియను సేనలన్నిటి పోరాడినవి. ఈ దారుణ యుద్ధం నిన్నటితో ముగిసినది. జర్మను సేనలు ఇటాలియను సేనలుకూడా సిసిలీ యీశాన్య భాగమునకు చేరి అచటినుండి ఇటలీకి కాలాబ్రియను తీరానికు చేరినవి. చాలా యుద్ధసామగ్రి కూడా సిసిలీనుండి ఇటలీకి చేర్చబడెను.

మిత్ర దినాలు సేపిల్సు జిల్లాలోని కొన్ని ప్రాంతాల మీదను కాస్ట్రో విల్లారి మీదను బాంబులు వేసెను. కొంత నష్టము కలిగెను.

### అపేక్షను బ్రిటిషు సైన్యాలు కలిసికొన్నవి

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 18:—

మెస్సీనావద్ద బ్రిటిషు అష్టమ సైన్యమును అమెరికను సప్తమ సైన్యమును కలిసికొన్నవి. సిసిలీలో శత్రు ప్రతిఘటనము పూర్తిగా అంతరించినది.

### మెస్సీనా జలసంధివద్ద ఫిరంగిపోరాటం

ఇటలీకిన్నీ సిసిలీకిన్నీ మధ్య మెస్సీనా జలసంధికలదు. ఇటలీ దక్షిణాగ్రమునుండి మిత్రసేనయును సిసిలీ ఉత్తరాగ్రమునుండి మిత్రసేనలు నేడు తీవ్రంగా ఫిరంగులను కాల్చెను.

### జర్మనుసేనలు వెనుదబడుట

నిన్నటిదినమంతయు పారిపోవుచుండిన శత్రుసేనలను అమెరికను సేనలు వెంటాడి తీవ్రముగా దెబ్బకొట్టుచునే యున్నవి.

మెస్సీనా జలసంధిని చిన్న నావలమీద వాటి శత్రుసేనలు పారిపోవుచుండగా మిత్రబాంబులు ఆ చిన్న నావలపై బాంబులవర్షింపచేసెను. ఇటలీలోని ఏ రేవులకు ఆశత్రుసేనలు చేరుచున్నవో ఆరేవులమీదను అచటి రస్తాలమీదను కూడా బాంబులు విశేషంగా వేయబడెను.

ఇటలీ దక్షిణాగ్రమందున్న రస్తాలన్నియు చాలా ధ్వంసంచేయబడెను. అందువల్ల జర్మను సేనలు ఇటలీ పశ్చిమ స్తాలో; తెయోనీకోలా బ్రియాలమీదుగా పామి పరసు చిన్న నావలమీద చేర్చబడవలసినయ్యెను. మెస్సీనా జలసంధిని శత్రునావలకాటుచుండగా విశేషంగా బాంబులు వేయబడుటవల్ల 806 శత్రు నావలు నాశనము చేయబడెను. కొన్ని ముంచబడెను. మరికొన్ని ధ్వంసం చేయబడెను.

సిసిలీయుద్ధంలో మిత్రసేనలకు సర్వసేనాధిపతియగు ఐసెను హవరుగారిట్లు చెప్పిరి: గత 8 దినములలోను జర్మనుసేన లన్నియు సిసిలీనుంచి ఇటలీకి చేర్చబడెను. జర్మనులు పారిపోవు చుండినప్పుడు వారిమీదకు మిత్రసేనలు రాకుండా అరికట్టుటకై ఇటాలియను సేనలు నియమింపబడెను. ఈ ఇటాలియను సేనలు చాలా బాగాపోరాడెను.

అమెరికను సైనికులు విధి విరామ మనేకకుండా వందలకొలది మైళ్లు గుట్టలు మిట్టలు గల ప్రదేశాల గుండా ముందుకు నడిచారు. ఇదంతా ఉండుటవల్ల వారికాళ్లు అరిగిపోయి పుండ్లయినవి. అందువల్ల వారు ఇప్పుడు ఆస్పత్రులలో ఉన్నారు.

## రాష్ట్రరైతుసంఘం కలబువునిధి

బెజవాడ, ఆగస్టు 18:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు స్థాపించిన రాయలసీమ కలబువునిధికి ఇప్పటివరకు రూ 7473-1-8 వసూలైనవనియు, ఋణవివారణ కార్యక్రమములకు వ్యయమైన మొత్తం రూ 1689-7-2 నిలవ యున్నదనియు, రొక్కం లేక కొంతబట్టు ధాన్యం రూపేణా వసూలైనదనియు రాష్ట్రరైతు సంఘం కార్యదర్శి తెలుపుచున్నాడు.

# నాల్గువైపుల దండయాత్ర

(1-వ పేజీ తరువాయి)

ఉండలితాలూకు యొంత పెద్దనావలనూ సైన్యమును ఎదిరించగల పెద్ద జర్మను నౌకాదళము యిటన కలదని హిట్లరు ధైర్యంగా ఉన్నాడు.

డెన్మార్కులోను హాలెండు బెల్జియం దేశాలలోను మొత్తం 2½ లక్షల జర్మను సేన ఉన్నది. కాని యిక్కడి జర్మనుసైనికులలో చాలమంది కొత్తగా చేర్చబడినవారు. వారు సమయస్ఫూర్తి మీరినవారు కాకపోవుటమీద ఒకవేళ మిత్రసేనలు హాలెండు బెల్జియం వంటి పల్లపు రాజ్యాలమీదకు దండెత్తితే అవి సముద్రమట్టంకంటే పల్లపు రాజ్యాలు గనుక కట్టలు తెగకొట్టి సముద్రపునీటిని దేశంలోకి విడిచిపెట్టవచ్చును. ఇన్ని జలమయమైన ఆ ప్రదేశాలలోకి మిత్రసేనలు దండెత్తి రాజాలవనియు హిట్లరు భ్రమించుచున్నాడు. 1940 సం॥ లో జర్మను సేనలు యీ రాజ్యాలమీదకు దండెత్తి వచ్చినప్పుడు కూడా యీరీతిగానే సముద్రపునీరు వెల్లువలుగా విడిచిపెట్టబడెనుగాని జర్మను సైన్యాన్ని అందువల్ల నిలువరించుటకు సాధ్యముకాలేదు.

### ఫ్రాన్సులో జర్మను బలము

దండయాత్రకు అందు బాటులో ఉన్న యావత్తు ఫ్రాంతంలో ఫ్రాన్సుకోస్తా యుద్ధానికు బందోబస్తు చేయబడియున్నది. ఇటలీలో చాలా శ్రేష్ఠమైన జర్మను సేనలు అక్కడ గా ఫ్రాన్సుకు పంపబడినవి. 10 లక్షలు మొదలు 12½ లక్షలవరకు జర్మను సేన నేడు ఫ్రాన్సులో ఉన్నదని అమెరికా వారని ప్రముఖుల కొందరు అంచనా వేస్తున్నారు. ఫ్రాన్సు దక్షిణభాగంలో మధ్యధరా సముద్రతీరంగల భాగమునూడా, ఇటలీలో అతిముఖ్యంగా జర్మనులచే బందోబస్తు చేయబడుచున్నది. స్పెయినుకు ఫ్రాన్సుకు గల సరిహద్దులవద్దనూడా చాలా జర్మను సేనలు చేర్చబడియున్నవి.

ఇటలీలో ప్రస్తుతం ఉన్నటువంటి జర్మను సేన 5 లక్షలు ఉంటుంది.

బాల్కను రాజ్యాలలో జర్మనులు ఉంచిన తమ రిజర్వుసేనను (మూలబలమును) కూడా చేర్చి ఉంచియున్నారు.

జర్మనీయొక్క ప్రశస్తమైన అత్యంత శూర్మమైన పటాలములు (రష్యా యుద్ధరంగము శాకుండా) ఇటలీలోను ఫ్రాన్సులోను ఉంచబడినవి. ట్యునీసియా యుద్ధంలోను ఇటలీ యుద్ధంలోను హిట్లరు అవసరంగా అక్కడ విమానమైనా నష్టపడకుండ లక్షమానవులరి యీరీత్తు బ్రాణత్తెసి ఉంచినాడు. రాబోయే యూరోపు దండయాత్రకోసం దాచి ఉంచాడు.

యూరోపుఖండమునంతను ఒకబ్రహ్మాండమైనకోటగా ఫిరంగులతోను విమానదళంతోను, సైన్యాలతోను హిట్లరు బందోబస్తు చేసికొని యున్నాడు. అది ఎంత అభేద్యంగా ఉన్నదని హిట్లరు అనుచున్నాడో కానని భేషించవలెననే మిత్రమండలి సంకల్పంకూడా అచంచలమైన వజ్ర సంకల్పంగా ఉంది.

ఈ వ్యాపార పరిస్థితులన్నీ జాబితాగారు నూతన్నాలుగు నేడు కలిసి సంప్రతించుకొని ఇటలీ చించి యూరోపు దండయాత్రకు సన్నాహములను నిర్ణయిస్తున్నారు. ఈ దండయాత్ర కొనసాగించడంవల్ల గత 3 సంవత్సరముల నుండి జరిగిన యుద్ధకథ పూర్తిగా అడ్డం తిరుగుతుంది. చెకకు తిరిగి తిలక్రింద అవుతుంది.

### రెండు యుద్ధరంగాల ప్రభావము

చెకకటి బర్మా, సంగ్రామకాలమందు కూడా చిట్టచివర దశలో జర్మనీని ఓడించగల్గుటకు, అటు బాల్కాను రాజ్యాలలో 1918 సంవత్సరంలో ఒక దండయాత్ర ద్వితీయ సంగంగా పాగింపబడుట యేకారణమై యుండెను నేడు, యీ సంగ్రామంలో ఇటు రష్యను యుద్ధరంగంలో జరిగే యుద్ధం అందుకు ప్రతిగా ఉండగలదు. ఈ విషయమై క్విబెకు సభలో రూజువెల్టు చర్చించుగార్లు అలోచిస్తున్నారు.

### ఫ్రాన్సుయొక్క తిరుగుబాటు మనకు తోడ్పడుతుంది

ఫ్రాన్సులోని ప్రజలన్నూ పోలెండు బెల్జియం రాజ్యాలలోని ప్రజలన్నూ మిత్రమండలి దండయాత్రకు ఎదురుచూస్తున్నారు. మిత్రసేనలకు స్వాగతమివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ ప్రజలయొక్క తోడ్పాటు లభిస్తే అచటి జర్మను సేనను చావగొట్టుటకు సులభావకాశము ఏర్పడును. పూర్వ ఫ్రెంచి సెనెటుసభ్యుడుగా నుండిన ఆంద్రూ యూరో పెర్లీగారు ఒకమాట అన్నారు. "ఫ్రాన్సుమీదకు దండెత్తి వచ్చినచో, ప్రపంచానికి ఆశ్చర్యం కలుగజేసే గొప్ప ప్రజాపక్షం ఫ్రాన్సులోనే కలుగనుంది" అన్నారు. హాలెండులోను బెల్జియంలోనుకూడ ప్రజావ్యాపకం అదే పరిస్థితిలో ఉంది. హాలెండులోని జర్మను అధికారం మీద పోలెండుప్రజల తిరుగుబాట్లు ఇటీవల ఎక్కువైనాయి. అందువల్ల ఆదేశమంతా ముట్టడిలోఉన్నట్లు ముట్టడి కట్టడిని జర్మనులు అమలుపరిచారు.

# ఇంగ్లాండు వైశత్రు విమాన దాడి

## అతిస్వల్ప నష్టము

లండను, ఆగస్టు 18:—

ఇంగ్లాండు మీదికి నిన్న శత్రు సుమారు 60 శత్రు విమానాలు వచ్చి అక్కడక్కడ బాంబులు పడవేసెను. ఏ ఒక లక్ష్యమునైనను తీవ్రముగా బాంబు చేయుటకు శత్రు విమానాలు పూనలేదు. ఇంగ్లాండు మూలాన్యమున 6 స్థలములలోను తూర్పు ఇంగ్లాండులో కొన్ని ప్రాంతాలలోను బాంబులు వేయబడెను. స్వల్ప ఆస్తినష్టము కొందరికి ప్రాణాపాయము కలిగెనని తెలుపబడుచున్నది.

## ఫ్రెంచిదాస్య నివారణ సంఘం

### గుర్తించు విషయమై అమెరికా ఆలోచన

వాషింగ్టను, ఆగస్టు 18:—

ఉత్తరాఫ్రికాలో జీరోడీగాలలను ఫ్రెంచి దాస్య నివారణసంఘము అను పేరు ఏర్పాటుచేసిన తాత్కాలిక ఫ్రెంచి పరిపాలక వర్గమును న్యాయసమ్మతమైనదిగా గుర్తించుటకు తమదేశము ఆలోచించుచున్నదని అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రియగు కార్డెల్‌హల్‌గారు చెల్లడించిరి.

## ఇటలీనుండి స్విజర్లాండు పోకూడదు

జ్యూరిచ్, ఆగస్టు 18:—

ఇటలీనుండి ఎవ్వరును స్విజర్లాండు పోకుండ ఇటాలియను అధికారులు నిషేధించుచున్నారు. స్విజర్లాండుకు పోవువారి వల్ల ఇటలీలోని స్థితిగతులు ప్రపంచమునకు వెల్లడి కాకుండుటకు గాను ఇట్టి నిషేధమును అమలు పరచియుండవచ్చును. ఇటలీ స్విజర్లాండుల మధ్య టెలిఫోను సంబంధము లేకుండ ఇదివరకే చేసినట్లైనది.

## గుర్రంబాద ఖండాంతర స్వయాణం

బూనస్‌ఐర్సు, ఆగస్టు 18:—

దక్షిణ అమెరికాలో అర్జంటైనులో గొప్ప భూస్వామియగు విఖ్యాత అశ్వికుడు అయిన మార్సెల్లో సోలేగారు ఆదేశంనుంచి యూరపులో రష్యాదేశంలో మాస్కోనగరానికి గుర్రంమీదనే ప్రయాణ చేయడానికి నిశ్చయించి నిన్న రాత్రి బయలుదేరారు. వీరు 1947 లో మాస్కోనగరమున చేరగలరనుకొంటారు. అప్పటికి యుద్ధం ముగిసి పోతుందని వీరనుకుంటున్నారు.

సోలేగారు 7 గుర్రాలతో బయలుదేరారు. ఆర్జెంటైనా జెండాలు, జెండాలు గా వీరు ప్రయాణం చేస్తారు. నాకు మీద విశ్వసం చేరుతారు. మళ్లీ గుర్రంమీద పోర్చుగలు, స్పెయిను, ఫ్రాన్సు, జర్మనీ దేశాలమీదుగా ప్రయాణం చేస్తారు.

## రోమునుండి అక్షశక్తుల నిష్క్రమణము

మాడ్రిడ్, ఆగస్టు 18:—

రోమునుండి సైన్యములను ఖాళీచేయుటకు చర్యలు ప్రారంభమైనవి. రోమునుండి సైనిక కార్యాలయములను మార్చుటమున్నగు యితర పనులుగూడ ప్రారంభమైనవి అని "యూ" పత్రిక రోమ్ విలేఖరి తెలుపుచున్నాడు.

## జర్మనులు అధికారము స్వీకరించుచున్నారు

న్యూయార్కు, ఆగస్టు 18:—

అపెనైన్స పర్వతములకు ఉత్తరమున నున్న జర్మను సైన్యములు గత 86 గంటలుండియు మార్షల్‌లా పరిపాలనమును ఇటాలియనులనుండి తమచేతులలోనికి తీసుకొనుచున్నారని బరనునుండి న్యూయార్కుకు వార్తవచ్చినది. దేశములో శాంతి నెలకొల్పుటకు ఇటలీవారు అశక్తులైనందువల్ల యిట్లు జరిగెనని పరిహద్దునుండి వచ్చినవార్తలవలన తెలియుచున్నది. ఇందుకు ఆసమ్మతి దెలుపుటకు గాను మిలన్, రోమా, జెనోవా మొదలగు ఏకకాలమున రాజీనామా నిచ్చినట్లు గజెట్టా పత్రిక తెలుపుచున్నది.

## వ్రజలకును పోలీసులకును సంఘర్షణలు

జూరిచ్, ఆగస్టు 18:—

ఇటలీలో శాంతిఏర్పడవలెనని ప్రదర్శనములు గావించుచున్న సివిలియన్ ప్రజలకును ఇటాలియన్ పోలీసు, మిలిటరీదళములకును సంఘర్షణలు జరుగుచున్నవి. త్రోత్తపరిపాలనలో ఘానిజరుక్రింద నున్న స్వాతంత్ర్యము గూడ లేదని ప్రజలు చెప్పుచున్నారు. శాంతిక్షామాలు నిరంతరముగా గగ్గోలుపెట్టుచున్నారు. ప్రతిరోజు యిట్టి ప్రదర్శనములు జరుగుచున్నవి. అనేక యిబ్బందులు పడుచుండుటచే సమానశక్తి గోల్పోయిన జనసమూహములను పోలీసులు ఆపజాలకున్నారు. వీధులలో పోరాటము, రక్తపాతము కలుగుచుగా జరుగుచున్నవి. అని ఇటాలియన పత్రిక లిబరాస్టాంపా వ్రాయుచున్నది.

## అరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు

మదరాసు, ఆగస్టు 18:—

శ్రీ ఆర్. కోటీశ్వరరావు వాయుడుగారు డిప్యూటీ కలెక్టరు మదరాసు నగరమున అరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా నియమింపబడిరి. వారికోర్టు జార్జిటౌనులో నుండును.

# స్థానిక వార్తలు

## మద్రాసులో వైస్రాయిదంపతులు

మదరాసు, ఆగస్టు 19:—

వైస్రాయి లిన్‌లిత్గోప్రభువు భార్యయు నిన్న మధ్యాహ్నము మదరాసు వచ్చిరి. గవర్నరుగారు సపరివారంగా వారిని సన్మానించిరి. సైనిక నావిక ఉద్యోగులుగూడ వచ్చియుండిరి.

వైస్రాయి దంపతులవెంట వారికుమార్తెలు ముగ్గురును వైస్రేటు కార్యదర్శి సర్ గిల్బర్టు లెయిటు వెయిటు మిలిటరీ కార్యదర్శి లెఫ్.కర్నల్.టూగుడుగార్లు యితర పరివారము వచ్చియుండిరి.

వైస్రాయిగారు నిన్న సాయంకాలం ప్రభుత్వరుండిరనున ఆర్కాటు ప్రిన్సు వెంకటగిరిరాజా, కాళహస్తిరాజా, డా॥ ఎలక్ష్మణస్వామిమదల్యారు సర్ జానుహోలగార్లకు దర్శనమొసంగి వార్లతో వేరువేరుగ సలభాషించిరి.

వైస్రాయి పతి రాయపేటలో టాకుహెచి కాంటీను, పైదాపేటలో వై. ఎం. సి. ఏ. కాంటీను, గిండీస్కోర్సుక్లబు చూచిరి.

వైస్రాయిగారు నేడుదయం యీదినువారికి దర్శనము లొసంగిరి:—

సర్ జార్జిబోగుగారు, సర్ హ్యూహుడు, డి. ఎన్. ప్రాంతీ, టి. అన్నిను, ఎస్. వి. రామమూర్తి, జి. డబ్ల్యు. ప్రిస్టీ, ఎల్. బి. గాసను, సర్ సి. ఆర్. రెడ్డి, సర్ పి. టి. రాజను, సర్ రాబర్టు డెనిస్టను, రహీమాలి రాజబహదూరు, కెప్టను జి. టి. ఓ. హార్వీ, రా. బ., జి. ఎ. నటేశను, జె. కట్టలు, రా. బ., సి. గోపాలమీనను, సర్ జి. హెచ్. పాక్సను, దా. బ., వి. మణుమ్మగం మదల్యారు, ఎం. ఎం. హెచ్. రసెలు, ఖా. బ. అజంజాహీ మహమ్మదు కేటు, దా. బ., సి. పి. కరుణాకరమీను, పి. తాదులింగం మదల్యారు, డబ్ల్యు. లేడను గార్లు.

### అడ్వైజరు హుడుగారు

మదరాసు ప్రభుత్వం అడ్వైజరు సర్ హ్యూహుడుగారు యీ నెల 23 వ తేదీనుండి ఆరువారాలు సెలవుపై పోయెదరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు వారిస్థానే పనిచేయుదురు.

### ఉద్యోగులమార్పులు

డిప్టీకలక్టర్లు కె. వి. వెంకట్రామయ్యర్ గారు విశాఖపట్నంనుండి గుంటూరునకు పి. శివశంకరంగారు గుంటూరునుండి విశాఖపట్నంకు మార్చబడిరి.

రావుసాహెబు ఆర్. పి. దత్తుగారు గోయంబత్తూరునుండి మదరాసు అడీషనలు సివిలు సప్లయిసు డిప్టీకమిషనరుగ ఎల్. సి. గ్రబుగారిస్థానే మార్చబడిరి.

పి. రామచంద్రరావు పంతులుగారు సెలవునుండి రాగానే విశాఖపట్నం ట్రజరీ డిప్టీకలక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న పి. డి. విశ్వాసంగారు విశాఖపట్నం డిప్టీకలక్టరుగ మార్చబడిరి. అక్కడున్న పి. కె. పళనిఅప్పుగారు గ్రేయిను ముపుమెంటు ఆఫీసరుగ నియమింపబడిరి.

బి. డబ్ల్యు. లేనుగారు, మద్రాసు పోలీసు డిప్టీకమిషనరు ట్రాఫికు సెప్టెంబరు 1 నుండి 1 నెల సెలవుపై సంగబడిరి.

### మద్రాసుకు సర్ రామస్వామిగారి ప్రయాణం

ఇండియాప్రభుత్వం సప్లయిమెంబరు సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారు నిన్న సాయంకాలం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో ఢిల్లీనుంచి బయలుదేరారు. వీరు రేపు 20-వ తేదీ శుక్రవారంనాడు సాయంకాలం మదరాసు వస్తారు.

### హెచ్. డి. రాజుగారి విడుదల

దేశరక్షణ చట్టంక్రింద నిర్బంధింపబడిన హెచ్. డి. రాజుగారు మంగళవారము అనారోగ్య కారణముచేత మద్రాసు పెటిట్నిషనుంచి విడుదలచేయబడిరి.

### మిరపకాయలు తీసుకపోరాదు

మదరాసు నగరమునుండి కెలుపలకు ఎవ్వరు గూడా మిరపకాయలు తీసుకపోరాదని మదరాసు కలెక్టరు ఉత్తరువు చేయుచు ఉల్లంఘించినవారికి 3 సంవత్సరకారు శిక్ష జరిగునా విధింపబడ గలదని ప్రకటించిరి.

### అంటువ్యాధుల ప్రమాదం - హెల్తు ఆఫీసరు హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 19:—

కలకత్తా హెల్తుఆఫీసరు యీలాగు వ్రాశారు:—

కలకత్తాలో ధర్మార్థం గంజిపోస్తున్న స్థలాలలో తమకు ఉచితంగా గంజి దొరుకునుండన్న ఆశచేత వేలకొలదిప్రజలు పరిసర గ్రామాలనుంచి కలకత్తావగరానికి వస్తున్నారు. ఈవిషయంలో వెంటనే తగిన యేర్పాటులను చేయకపోతే కలకత్తానగరంలో అంటువ్యాధులుకూడా చాలా అధికం కావడానికి అన్నిఅవకాశాలున్నవున్నాయి. అని కలకత్తా కార్పొరేషను హెల్తుఆఫీసరు కార్పొరేషను పబ్లిక్ హెల్తుకమిటీవారికి హెచ్చరిక తెలుపుచు ఒక రిపోర్టుపంపారు.


వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవినవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు నీమేం భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోపన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

గుంటూరులో 2 రోజులు: ఆగస్టు 21, 22 తేదీలలో మునిసిపల్ రాధారి బంగాళాయందు

తెనాలిలో 2 రోజులు; ఆగస్టు 23, 24 తేదీలలో మునిసిపల్ రాధారి బంగాళాయందు

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించును.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,

ఎగ్మూరు, — మదరాసు.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

వైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియాలైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్: 4241

Grams: "UNIGEN"

పోస్టుబాక్సు: 1207.

ఉచితము! ఉచితము!!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విజ్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము | అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సునాయాసంగా సాధించగలరు. అది రౌటువంటి గండం నుంచైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.

వెల రు. 1-15-0. పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరుకొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతికడియాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సంవత్సరాల గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACCADEMY,

A. NO. 233, LAHORE.

క్లాస్కర్

చెరుకుమిల్లు

ఎడ్లులతోను, పవర్‌తోను పనిచేయవచ్చును



పని త్వరగాను, శుభ్రంగాను జరుగును.

ప్రతి కిర్లాస్కర్ చెరుకుమిల్లు అన్నివిధాలా శ్రేష్ఠమైనదిగా నుండునట్లు పరీక్షింపబడినది.

KIRLOSKAR BROTHERS, Ltd.

KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్‌వాడి.

ఏజెంట్లు:—ప్యారీ అండ్ కో., మద్రాసు.

రెడ్డి అండ్ కో., తాడిపత్రి.


Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.